teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 109 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 14 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## విడుదలైన డీఎస్సీ పరీక్షల కీ

**ఆగస్టు 20 లోపు అభ్యంతరాలకు అవకాశం**

హైదరాబాద్, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ డీఎస్సీ పరీక్షల కీ విడుదలైంది. వెబ్ సైటులో కీతో పాటు రెస్పాన్స్ షీట్లను కూడా అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు ఆగస్టు 20 సాయంత్రం 5గంటల లోపు తమ అభ్యంతరాలను తెలియజేయాలని విద్యాశాఖ తెలిపింది. ఉపాధ్యాయుల పోస్ట్ కోసం తెలంగాణ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ 2024 డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఆగస్టు 5న విజయవంతంగా నిర్వహించబడింది. TS DSC జవాబు కీ , రెస్పాన్స్ షీట్ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచబడింది. పరీక్షకు హాజరైన అభ్యర్థులు జవాబు కీని https://tsdsc.aptonline.in/tsdsc/ or https://tgdsc.aptonline.in%/ ద్వారా PDFలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



## మంత్రివర్గ విస్తరణపై “కాంగ్రెస్‌పార్టీ”
# నేతల్లో ఆశలు

**పదవుల భర్తీతోపాటు పార్టీ పోస్టులకై వేయికళ్ళతో ఎదురుచూపులు**

**కాంగ్రెస్ పార్టీలో “పదవులపై” జోరుగా చర్చ**

**తెలంగాణలో మంత్రివర్గ విస్తరణపై క్లారిటీ రావడంతో కాంగ్రెస్‌పార్టీలోని నేతలు ఆశలపల్లకీలో కూర్చుంటున్నారు. మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల భర్తీతోపాటు పార్టీ పోస్టుల కోసం నేతలు వేయికళ్ళతో ఎదురుచూస్తున్నారు. సామాజిక సమీకరణలపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ ప్రక్రియలు వాయిదా పడ్డాయి.ఇంతలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం విదేశీ పర్యటనకు వెళ్లడంతో మరింత గ్యాప్ వచ్చింది.**

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): ఇక తాజాగా మరోసారి పదవుల పందారంపై కాంగ్రెస్ పార్టీలో జోరుగా చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ మంత్రి వర్గ విస్తరణలో బెర్తు దక్కేదెవరికి? అంటూ నేతలు మాట్లాడుకుంటున్నారు. మొత్తం 6 బెర్తులు భర్తీ చేయనుండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు లాబీయింగ్ చేసుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే పదవుల పంపకం ఉంటుందని అందరూ భావించారు. అయితే పెట్టుబడులే



# ప్రైవేట్ పార్టీలపై ఎక్సైజ్ నిఘా

**మద్యం తక్కువ పరిమాణంలో ఉంటే అనుమతి అవసరం లేదు**



**ఇటీవల ఎక్సైజ్ శాఖ అధికారులు ప్రైవేట్ పార్టీలపై దాడులు చేయడం, అనుమతి లేకుండా మద్యం అందిస్తున్నారని కేసులు బుక్ చేయడం పౌరులకు మద్యం అందించే పార్టీలకు అనుమతి అవసరమా అనే సందేహాన్ని కలిగిస్తుంది. హెూటళ్లు, రెస్టారెంట్లు, నివాసాల వద్ద జరిగే ప్రైవేట్ పార్టీలలో భారీ మొత్తంలో మద్యం సరఫరా చేసేందుకు ప్రజలు తప్పనిసరిగా లైసెన్స్‌లు పొందాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. అయితే, ఇంట్లో జరిగే పార్టీలకు మద్యం తక్కువ పరిమాణంలో అంటే ఆరు బాటిళ్ల కంటే తక్కువకు, మద్యం అనుమతి అవసరం లేదు.**

హైదరాబాద్, ఆగష్టు 13 (తీన్మార్ న్యూస్): ఎవరైనా పార్టీని నిర్వహించే వ్యక్తికి పెద్ద ఎత్తున మద్యాన్ని అందించి, సేవిస్తే ముందస్తు అనుమతి అవసరం. ఒక దరఖాస్తును పి&ఈ విభాగానికి సమర్పించాలి లేదా తనిఖీ సమయంలో పట్టుబడితే నిర్వాహకుడు ప్రాసిక్యూట్ చేయబడతాడు. ఇది కాకుండా, వేదిక యజమానిని కూడా బుక్ చేస్తారు అని ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిపార్ట్‌మెంట్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రైవేట్ ఫంక్షన్లలో

మిగతా 2 లో



# స్వచ్ఛదనం -పచ్చదనం విజయవంతం

**సర్పంచ్ ఎన్నికల వరకు ఇదే స్ఫూర్తితో సాగాలి**

**మహిళా శక్తి సంఘాలను బలోపేతం చేయాలి**

**రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**

హైదరాబాద్, ఆగష్టు 13 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం విజయవంతమైందని, ఇందుకు కృషి చేసిన అందరికి అభినందనలని ఇదే స్ఫూర్తిని సర్పంచ్ ఎన్నికల వరకు కొనసాగించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కోరారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, పచ్చదనం, స్వయం సహాయక సంఘాల బలోపేతంపై జిల్లా పంచాయతి, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో మంళవారం సచివాలయం నుంచి మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వాహణలో జిల్లా స్థాయి అధికారుల నుంచి పారిశుధ్య

మిగతా 2 లో



## విశ్వనగరంగా డెవలప్ అవుతోన్న హైదరాబాద్

హైదరాబాద్, ఆగష్టు 13 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ విశ్వనగరంగా డెవలప్ అవుతోంది. ఎన్నో అంతర్జాతీయ కంపెనీలు భాగ్యనగరంలో తమ కార్యాలయాలను స్థాపించి ఇక్కడ కూడా వాటి సేవలను విస్తరిస్తున్నాయి. ఇక హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చదిద్దడం కోసం తమ ప్రభుత్వం కూడా కట్టుబడి ఉందని తెలంగాణలో అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్ వెల్లడించింది. చెప్పడమే కాక రాష్ట్రాన్ని, మరీ ముఖ్యంగా భాగ్యనగరాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం సీఎం రేవంత్ రెడ్డి కంకణం కట్టుకున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను

మిగతా 2 లో




## కులగణన రిజర్వేషన్లపై యాక్షన్ ప్లాన్ రెడీ చేసిన కాంగ్రెస్ హైకమాండ్

న్యూ ఢిల్లీ, ఆగష్టు 13 (తీన్మార్ న్యూస్): కులగణన, రిజర్వేషన్లపై యాక్షన్ ప్లాన్ రెడీ చేసింది కాంగ్రెస్ హైకమాండ్. ఢిల్లీలో ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. కులగణన, రిజర్వేషన్ల అంశంపై రాష్ట్రాల వారీగా కాంగ్రెస్ పార్టీ సభలు

మిగతా 2 లో

## కృష్ణా జలాలపై ఏపీ వింత వాదన

**తెరపైకి నీళ్లతో సంబంధం లేని అంశాలు**

**రాష్ట్రంలో విలువైన ఖనిజాలున్నాయంటూ కామెంట్స్**

**హైదరాబాద్‌లాంటి రాజధాని తమకు లేదని వ్యాఖ్యలు**

**తెలంగాణ ఎస్‌వోసీకి ఏపీ కౌంటర్ దాఖలు**

**555 టీఎంసీలకు ఒప్పుకునేది లేదని ప్రకటన**




హైదరాబాద్, ఆగష్టు 13 (తీన్మార్ న్యూస్): కృష్ణా జలాల పంపకాల విషయంలో ఏపీ వింత వాదనలు చేసింది. ఇరిగేషన్‌తో సంబంధం లేని అంశాలను తెరపైకి తెచ్చింది. కృష్ణా జలాల వివాదాలపై కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్- 2 (బ్రజేశ్ కుమార్ ట్రిబ్యునల్)కు తెలంగాణ సమర్పించిన స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్ (ఎస్‌వోసీ)పై ఏపీ తాజాగా కౌంటర్ దాఖలు చేసింది. అందులో

మిగతా 2 లో




## కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుంచి రాష్ట్రానికి లేఖ

**వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని సూచనలు**

**పంద్రాగస్టు తర్వాత ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకునే అవకాశం**

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 13 (తీన్మార్ న్యూస్): గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం గత నెలలోనే కసరత్తు చేసినా ఆశించిన మేరకు పురోగతి లేకపోవడంతో అనిశ్చితి నెలకొన్నది. ఇదే సమయంలో కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుంచి రాష్ట్రానికి లేఖ వచ్చింది. వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులు విడుదల చేసేందుకు

మిగతా 2 లో




## ఆట స్థలాలు లేకుండానే పాఠశాలల నిర్వహణ..?

**అరకొర వసతులతో పాఠశాలలు.. వేలల్లో ఫీజులు**

**పిల్లల హక్కును కాలరాస్తున్నదెవరు**

**మండల విద్యా అధికారికి కనిపించడం లేదా..!**



మారపల్లి క్రాంతికుమార్ బిఎస్ఎస్ ఫౌండర్.

హన్మకొండ, ఆగస్ట్ 13 (తీన్మార్ న్యూస్): హన్మకొండ జిల్లా పరిధి పరకాల, శాయంపేట, దామెర, నడికుడ మండలాలలోనీ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం కేటాయించబడిన నిధులకోసం జిల్లా విద్యా అధికారి

మిగతా 2 లో



## ఈ-పాస్ మెషీన్‌లో స్వైప్ చేసి సరుకులు తీసుకొనేలా ఏర్పాట్లు

**రేషన్‌కార్డులో ప్రత్యేక చిప్‌స్వైప్ చేయగానే వివరాలన్నీ డిస్ ప్లే**

**ప్రత్యేకంగా చర్చించిన కేబినెట్ సబ్ కమిటీ**

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 13 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులకు సంబంధించి సర్కారు విప్లవాత్మక మార్పునకు నాంది పలకనున్నది. కొత్త రేషన్ కార్డుల జారీలో పాత పద్ధతికి స్వస్తి పలకాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఏటీఎం కార్డు తరహాలో కొత్త రేషన్ కార్డులు తీసుకురావాలని

మిగతా 2 లో

## రుణమాఫీ కాని వారి కోసం నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్

**ఆందోళన చెందుతున్న రైతులకు మంత్రి భరోసా**

**వారందరి రుణాలను మాఫీ చేస్తాం మంత్రి పొన్నం ప్రకటన**



తెలంగాణ బ్యూరో, ఆగష్టు 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేస్తోంది. ఇప్పటికే చాలా మంది రైతులు రుణమాఫీ లబ్ది పొందారు. అయితే కొన్ని చోట్ల మాత్రం కొన్నికొన్ని కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. అలాంటి రైతులు తీవ్ర ఆందోళన

మిగతా 2 లో



## రాష్ట్రంలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి**

హైదరాబాద్, ఆగష్టు 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో రాగల మూడురోజుల పాటు తేలికపాటి మోస్తరు వర్షాపాతం కురిసే, నమోదయ్యే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం

మిగతా 2 లో

## ప్రైవేట్ పార్టీలపై ఎక్సైజ్ శాఖ అధికారుల నిఘా

**మొదటి పేజీ తరువాయి**

మద్యం సేవించాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలని డిపార్ట్‌మెంట్ ఈవెంట్ నిర్వాహకులను కోరింది. ఈవెంట్ మేనేజర్లు ఎక్కువగా ఎక్సైజ్ శాఖ నుండి అవసరమైన అనుమతిని పొందుతారు. ప్రాంగణాన్ని లేదా వేదికను పరిశీలించిన తర్వాత మేము అనుమతి ఇస్తాము, అని అధికారి తెలిపారు. ఎక్సైజ్ అధికారులు హోటళ్లు, ఫాంహౌస్‌లు, లైసెన్సు పొందిన సంస్థలలో నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్నారా లేదా నిల్వ ఉంచుతున్నారా. పబ్‌లు, బార్ అండ్ రెస్టారెంట్‌లు, రిటైల్ లిక్కర్ అవుట్‌లెట్‌లు, మైక్రోబ్రూవరీలు మైనర్‌లకు మద్యం అందించరాదని ఆ శాఖ నోటీసులు జారీ చేసింది. నిషేధం, ఎక్సైజ్ నిబంధనల ప్రకారం, 21 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారిని మైనర్లుగా పరిగణిస్తారని అధికారి తెలిపారు. పర్మిట్ కోసం, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిమితులు లేదా పరిధులలో సామాజిక, కుటుంబ, కలయిక కార్యక్రమం నిర్వహించినట్లయితే రోజుకు రూ. 10,000 నుండి ఎక్కడైనా రుసుము చెల్లించాలి, స్టార్ హోటళ్లలో నిర్వహిస్తే అంతకంటే ఎక్కువ రుసుము చెల్లించాలి. ఈవెంట్ స్పోర్ట్స్, కమర్షియల్, ఎంటర్‌టైన్‌మెంట్ కేటగిరీకి సంబంధించినది అయితే, టిక్కెట్‌ల సంఖ్యను బట్టి ఛార్జీలు చాలా ఎక్కువగా ఉంటాయి. దరఖాస్తుదారులు ఒక రోజులో రెండు స్లాట్‌లలో ఒకదాన్ని ఎంచుకోవచ్చు ఉదయం 11 నుండి సాయంత్రం 4 వరకు లేదా సాయంత్రం 7 నుండి 11 గంటల వరకు. ఈవెంట్ పర్మిట్‌లను దరఖాస్తు చేయడం, పొందడం మొత్తం ప్రక్రియ ఆన్‌లైన్‌లో జరుగుతుంది. అవసరమైన పత్రాలను పోర్టల్ ద్వారా అప్‌లోడ్ చేయవచ్చు. ఏజెంట్ల ప్రమేయం లేద అని అధికారులు తెలిపారు. అనుమతుల కోసం, https://excise.telangana.gov.in సందర్శించండి, అవసరమైన పత్రాలు, చెల్లింపులను అప్‌లోడ్ చేయండి. అనుమతి సాధారణంగా 48 గంటల్లో జారీ చేయబడుతుంది.

**మద్యం పార్టీలకు ఎక్సైజ్ శాఖ అనుమతి:**

లి ఇంట్లో పార్టీలకు అవసరం లేదు, తక్కువ పరిమాణంలో మద్యం అందించబడుతుంది
6 సీసాల పైన, అనుమతి అవసరం
నిర్ణీత రుసుము ఎక్సైజ్ శాఖకు చెల్లించాలి
వాణిజ్య, వినోద కార్యక్రమాలకు అధిక ఛార్జీలు
టైమ్ స్లాట్‌లు ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు, సాయంత్రం 7 నుండి 11 గంటల వరకు
మొత్తం అనుమతి ప్రక్రియ ఆన్‌లైన్‌లో
అనుమతుల కోసం, https://excise.telangana.gov.in
అవసరమైన పత్రాలు, చెల్లింపును అప్‌లోడ్ చేయండి
తనిఖీ తర్వాత అనుమతులు

## స్వచ్ఛదనం - పచ్చదనం విజయవంతం

**మొదటి పేజీ తరువాయి**

కార్మికుల వరకు బాగా కష్టపడ్డారన్నారు. మంచి పనితీరు కనబరిచిన సిబ్బందికి ఆగస్టు 15న సన్మానిస్తామన్నారు. గతంలో పోలిస్తే ఎక్కువ పని జరిగిందని, మరింత మెరుగు పడాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛదనంపై మరింత శ్రద్ధ పెరగాలని, మండలాల వారిగా దీనిపై సమీక్షలు చేసి సమగ్ర నివేదికలివ్వాలని అధికారులను కోరారు. ఇక నుంచి ప్రతి నెలా మూడు రోజుల పాటు స్వచ్ఛదనం-పచ్చదనం డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. పాములతో ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్నందున గురుకుల పాఠశాలలు, హాస్టల్స్, కార్యాలయాలు సహా పబ్లిక్ ప్రాంతాల్లో పిచ్చిమొక్కలు పొదలు తొలగించాలన్నారు. పారిశుధ్యం మీద దృష్టి సారించాలని సూచించారు. పారిశుధ్య లోపాలపై వార్తలు వస్తే స్పందించి చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు వస్తే అధికారులు ప్రజలకు వాస్తవాలు తెలపాలని, ఉద్దేశ పూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తీసుకోండన్నారు. సర్పంచ్ ఎన్నికల వరకు అధికారులు ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలన్నారు. పంచాయతీ స్పెషల్ అధికారులు ఉదయం కనీసం మూడు గంటల పాటు గ్రామాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రతి రోజు సిబ్బంది అంటెండెన్స్, చేసిన పనుల వివరాలను నివేదించాలని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మరో జత యూనిఫాంలు సిద్ధం చేసి పంపిణీ చేయాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యత్వాన్ని కోటి మందికి చేర్చాలని, మహిళా శక్తి ప్రోగ్రాంలో ఎస్సీ, ఎస్టీ మహిళల భాగస్వామ్యం పెంచాలని, అధికారులు ఆవాస గ్రామాల్లో పర్యటించి మహిళాశక్తిలో చేర్పించాలని ఆదేశించారు.

## విశ్వనగరంగా డెవలప్ అవుతోన్న హైదరాబాద్

**మొదటి పేజీ తరువాయి**

ఆకర్షించి పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం కోసం సీఎం రేవంత్ ప్రస్తుతం విదేశాల్లో పర్యటిస్తున్నారు. ఇప్పటికే అమెరికా పర్యటన ముగించుకున్నారు. రేవంత్ బృందం విదేశీ పర్యటన సత్ఫలితాలు ఇస్తుందని అనేక కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అంగీకరించాయని దీని వల్ల 33 వేలకు పైగా కొత్త ఉద్యోగాలు రానున్నాయి అని తెలంగాణ సీఎంవో ప్రకటించిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ అమెరికా పర్యటనలో భాగంగా హైదరాబాద్ లో తమ క్యాంపస్ విస్తరణకు ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ అంగీకరించిన సంగతి తెలిసిందే. అంతేకాక కొత్త క్యాంపస్ కు ఈరోజు శంకుస్థాపన చేయనుంది. న్యూజెర్సీలో ఈనెల 5వ తేదీన రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందానికి అనుగుణంగా కాగ్నిజెంట్ కంపెనీ పది రోజుల్లోనే కొత్త క్యాంపస్ విస్తరణకు శ్రీకారం చుట్టడం విశేషం. హైదరాబాద్ లో 10 లక్షల చదనపు అడుగుల కొత్త క్యాంపస్ నెలకొల్పుతామని, అదనంగా 15 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని కంపెనీ ఇప్పటికే ప్రకటించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజనీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్‌తో సహా వివిధ అధునాతన సాంకేతికతలపై కొత్త క్యాంపస్ ఫోకస్ చేస్తుంది అని ఒప్పందం సందర్భంగా చెప్పుకొచ్చారు. పెట్టుబడల నిమిత్తం విదేశాల్లో పర్యటిస్తోన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవ్వాళ ఉదయం హైదరాబాద్ చేరుకోనున్నారు. ఈరోజే కాగ్నిజెంట్ కంపెనీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. దీనికి కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్ కూడా హాజరవుతారు. 1994లో చెన్నై కేంద్రంగా ఆవిర్భవించిన కాగ్నిజెంట్ ప్రపంచవ్యాప్తంగా తన సేవలు విస్తరించింది. హైదరాబాద్‌లో 2002 నుంచి కార్యకలాపాలు ప్రారంభించింది. ఐటీ కారిడార్‌లోని వివిధ ప్రాంతాల్లో ఐదు క్యాంపస్‌లు ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ కాగ్నిజెంట్ లో దాదాపు 57 వేల మంది ఉద్యోగులున్నారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న రెండో సంస్థగా కాగ్నిజెంట్‌కు పేరుంది. ఇప్పుడు మరో క్యాంపస్ ఏర్పాటుతో ఈ సంఖ్య మరింత పెరగనుంది.

## కులగణన రిజర్వేషన్లపై యాక్షన్ ప్లాన్ రెడీ చేసిన కాంగ్రెస్ హైకమాండ్

**మొదటి పేజీ తరువాయి**

నిర్వహించనుంది. ప్రతి బహిరంగసభలో లోక్ సభప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొననున్నరు. సమావేశంలో హర్యానా, మహారాష్ట్ర, జమ్మూకాశ్మీర్, ఢిల్లీ, బిహార్, ఝార□ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు నేతలు. కుల గణన జరిగితే వెనుబడిన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతదంటోంది కాంగ్రెస్. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, కర్ణాటక పీసీసీ అధ్యక్షులు డీకే శివకుమార్, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని వారి కోసం నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్

**మొదటి పేజీ తరువాయి**

చెందుతున్నారు. అలాంటి రైతులకు మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు. అర్హులై ఉండి, సాంకేతిక కారణాలతో రుణమాఫీ కాని వారి కోసం నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వారందరి రుణాలను మాఫీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. రుణమాఫీ కోసం అర్హులైన వారందరికీ తెల్ల రేషన్‌కార్డులు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. రుణమాఫీ, రైతుభరోసా తదితరాలపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన విమర్శలను ఆయన ఖండించారు. హరీశ్‌రావు ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు సాంకేతిక కారణాలు చూపి 3 లక్షల మంది రైతులకు పంట రుణాలు మాఫీ చేయలేదని చెప్పారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పంటల బీమా లేక, పరిహారం అందక చాలామంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఇప్పుడు పెట్టిన కాల్‌సెంటర్లు అప్పుడు పెడితే రైతులకు మేలు జరిగి ఉండేది కదా అన్నారు. అప్పుడేమో కలెక్షన్ సెంటర్లు పెట్టారని అన్నారు. వారి ప్రభుత్వంలో ఆర్టీసీ బస్సులను ఆర్డర్ చేస్తే ఇప్పుడు మేము రిబ్బన్ కట్ చేస్తున్నామా? అదే నిజమైతే ఆ క్రెడిట్ వారికే ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క బస్సునైనా కొనుగోలు చేశారా? అని ప్రశ్నించారు. తెచ్చిన రూ.6 లక్షల కోట్ల అప్పులకు వడ్డీ ఎవరు చెల్లిస్తున్నారు? అని నిలదీశారు అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ బీఆర్ఎస్ మాజీమంత్రి హరీశ్‌రావుపై మండిపడ్డారు.

### పర్యాటకాన్ని పెంచేందుకు 'వన్ ఇండియా - వన్ టికెట్



న్యూ ఢిల్లీ, ఆగష్టు 13 (తీన్మార్ న్యూస్): ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరియు నేషనల్ క్యాపిటల్ రీజియన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కలిసి భారతీయ రైల్వేలు మరియు నమో భారత్ రైళ్లలో ప్రయాణీకులకు ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడానికి 'వన్ ఇండియా-వన్ టికెట్' కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సహకరించాయి. ఇది ప్రయాణీకులు ఐఆర్‌సీటీసీ ప్లాట్‌ఫారమ్ ద్వారా సౌకర్యవంతమైన రద్దు మరియు చెల్లింపుతో నమో భారత్ టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి అనుమతిస్తుంది. నమో భారత్ రైలు టికెట్ కోసం ప్రయాణికులు యూనిక్ క్యూఆర్ కోడ్‌ను రూపొందించవచ్చని ఐఆర్‌సీటీసీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రయాణ తేదీ ఎంపికల చుట్టూ 4 రోజుల పాటు కోడ్ చెల్లుబాటు అవుతుంది. నమో భారత్ టిక్కెట్‌లను 120 రోజుల ముందుగానే బుక్ చేసుకోవచ్చు, ప్రస్తుత రైల్వే రిజర్వేషన్ విండోకు అనుగుణంగా.

# మంత్రివర్గ విస్తరణపై "కాంగ్రెస్‌పార్టీ" నేతల్లో ఆశలు



**మొదటి పేజీ తరువాయి**

లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం అమెరికా, దక్షిణ కొరియాల పర్యటనకు వెళ్లడంతో పదవులు ఆశిస్తున్న నేతలు వేచి చూడాల్సివస్తోంది. విదేశీ పర్యటన ముగించుకుని సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ వచ్చాక పదవుల పంపకంపై అధిష్ఠానంతో చర్చించేందుకు ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ప్రస్తుతానికి సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. నెల రోజుల క్రితమే సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లడం, కాంగ్రెస్ సీనియర్లు కూడా హస్తినకు వెళ్లడంతో మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని ప్రచారం జరిగింది. అయితే రెకమెండేషన్‌లు ఎక్కువగా ఉండటంతో పాటు సీనియర్‌లు సైతం రేసులోకి రావడంతో ఏకాభిప్రాయం కుదరక తాత్కాలికంగా విస్తరణకు బ్రేక్ పడింది. ఇంతలో రేవంత్ ఫారిన్ టూర్‌తో కొంత జాప్యం జరిగింది. అసలు విషయం ఏమిటంటే ప్రస్తుతానికి నాలుగు బెర్తులు మాత్రమే భర్తీ చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మంత్రివర్గ బెర్తులపై కర్చీఫులు వేసేస్తున్నారు ఆశావహులు.

మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, తుంగతుర్తి ఎమ్మెల్యే శామ్యూల్, మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ, నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు‰% సీఎం రేవంత్ రెడ్డిని ఇదివరకే కలిసి తమ సామాజిక వర్గాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని చెప్పారట. ఇక లేటెస్టుగా ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా రేసులోకి వచ్చారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 34 అసెంబ్లీ సీట్లలో కాంగ్రెస్ తరపున గెలిచింది తాను ఒక్కడినే కాబట్టి, మంత్రివర్గం విస్తరణలో తనకు అవకాశం వస్తుందంటున్నారు ఆయన. ఇక పార్టీ అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రిగిరి కావాలని పట్టుపడుతున్నారు. ఈసారి తనకు ఛాన్స్ ఉంటుందని నమ్ముతున్నారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.. ఎస్టీ కోటాలో సిద్ధంగా ఉన్నారు. ఆశావహుల జాబితాలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయనకు గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం కూడా ఉంది. చెన్నూరు ఎమ్మెల్యే, మాల సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేత గడ్డం వివేక్ కూడా కేబినెట్‌లో చోటు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి.. ఇంకా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావు పేరు కూడా ఆశావహుల జాబితాలో చేరిపోయింది. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సైతం నేనున్నానంటూ రేసులోకి దూసుకొచ్చారు. అయితే 6 బెర్తులు ఖాళీగా ఉన్నా.. ప్రస్తుతం నలుగురిని కొత్తగా మంత్రి వర్గంలోకి తీసుకుంటారని, మైనారిటీ కోటాను తర్వాత భర్తీ చేస్తారని తెలుస్తోంది. ఇంతమంది పోటీలో ఉండగా వారిని కన్విన్స్ చేయడం రేవంత్‌రెడ్డికి కత్తిమీద సాము లాంటిదే. అయితే కొందరికి పీసీసీలో కీలక పదవులు ఇచ్చి సంతృప్తి పరుస్తారని అంటున్నారు. మొత్తానికి త్వరలోనే కేబినెట్ విస్తరణ ఉండటంతో నేతల్లో హుషారు వచ్చేసింది.

# ఆట స్థలాలు లేకుండానే పాఠశాలల నిర్వహణ..?

**మొదటి పేజీ తరువాయి**

కార్యాలయంలో సమాచారం కోసం దరఖాస్తు చేసిన మారపెల్లి క్రాంతి కుమార్ బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలలో కనీస మౌలిక వసతులు లేకపోవడంతోనే ప్రభుత్వ పాఠశాలలు మూసివేతకు మొదటి కారణం అని అన్నారు. ఇదే సందర్భంలో ప్రైవేటు పాఠశాలలు కనీస నియమ నిబంధనలు పాటించకుండా పుట్టగొడుగుల్లా పుట్టుకస్తూ విద్యను వ్యాపారం చేస్తూ పేద విద్యార్థుల కలలను విద్యకు దూరం చేసే విధంగా సర్వనాశనం చేస్తున్నారు. దీనికి కారణం ఫీజులపై నియంత్రణ లేకపోవడం, పేద విద్యార్థులకు విద్యాహక్కు చట్టాన్ని అమలు పరచకపోవడం ముఖ్య కారణం. ఇదిలా ఉంటే పాఠశాలల యొక్క భవనాలు పేపర్ పైన మాత్రమే రంగురంగుల కలర్లతో తయారు చేసుకుని అనుమతులు తీసుకుంటారు, కానీ నిర్వహణ మాత్రం రేకుల షెడ్లలో ఇరుకు ఇరుకు గదులలో కనీసం గ్రౌండ్ కూడా లేనటువంటి పరిసరాలలో నిర్వహణ చేస్తున్నారు. విద్యను వ్యాపారం చేస్తున్న, నియమ నిబంధనలు పాటించక పోయిన, విద్యాహక్కు చట్టాన్ని పేద విద్యార్థులకు అందించకుండా పోయిన ఇక్కడ ఉండే మండల విద్యాశాఖ అధికారికి మాత్రం కనిపించడం లేదా అని ప్రశ్నించారు క్రాంతికుమార్. కాబట్టి తక్షణమే పరకాల, శాయంపేట, దామెర, నడికుడ మండలాలలో నిర్వహిస్తున్న ప్రభుత్వ, మరియు ప్రైవేట్ పాఠశాలలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ నిబంధనలు పాటించని పాఠశాలలపై తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి పాఠశాలలపై మండల విద్యాశాఖ అధికారికి నేరుగా కంప్లైంట్ చేస్తామని కూడా ఈ సందర్భంగా అన్నారు. ఐతే కంప్లైంట్ చేసిన సందర్భంలో మండల విద్యా అధికారి ఏవిదంగా స్పందిస్తారనేది వారి బాధ్యతలకు, అధికారానికి నిలువెత్తు సాక్షంగా నిలువనుండి అని అన్నారు క్రాంతికుమార్.

## కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుంచి రాష్ట్రానికి లేఖ

**మొదటి పేజీ తరువాయి**

కసరత్తు చేస్తున్న టైంలో ఈలేఖ రావడం గమనార్హం. రాష్ట్రంలో స్పెషల్ ఆఫీసర్ల పాలన నడుస్తున్నందున కేంద్రం నుంచి నిధులు విడుదల కావాలంటే ఎన్నికైన స్థానిక పాలనా వ్యవస్థ అనివార్యం కావడంతో ఈ లేఖ రాసినట్లు రాష్ట్ర అధికారులు భావిస్తున్నారు. అయిదే విదేశీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ త్వరలో రాష్ట్రానికి రానున్నారు. పంద్రాగస్టు తర్వాత దీనిపై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నది.

**ఒకేసారి నిర్వహించాలని సర్కారు భావన**

తొలుత రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలతో పాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకూ ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని భావించింది. కానీ సుప్రీంకోర్టు ఆదేశాలతో బీసీ రిజర్వేషన్లు ఖరారు కావాల్సి ఉన్నది. ఇందు కోసం కసరత్తు మొదలైనా కేంద్ర ఎన్నికల సంఘం నుంచి పోలింగ్ బూత్‌లవారీగా ఓటర్ల జాబితా రాకపోవడంతో ఆ ప్రక్రియ అర్ధాంతరంగా ఆగిపోయింది. మరోవైపు కులగణన చేపట్టిన తర్వాత బీసీల జనాభా పై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నా ఆ ప్రాసె స్‌కు సమయం పట్టొచ్చన్న భావనతో ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవాలని రాష్ట్ర సర్కారు భావించింది. రైతు రుణమాఫీని పంద్రాగస్టులోపే పూర్తి చేస్తామంటూ సీఎం గతంలోనే స్పష్టం చేశారు. ఇప్పటికే రెండు విడతల్లో రూ.లక్షన్నర వరకు రుణం ఉన్న రైతులకు ప్రభుత్వం మాఫీ చేసింది. తుది విడత రుణమాఫీ కోసం కసరత్తు జరుగుతున్నది. ఫైనల్ ఫేజ్ కంప్లీట్ అయితే రైతుల్లో భారీ స్థాయిలో ఉపశమనం కలుగుతుందని, వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే పొలిటికల్‌గా ప్రయోజనం ఉంటుందని కాంగ్రెస్ నేతల భావన.

**రాష్ట్రంలో మొత్తం పంచాయతీలెన్నీ**

రాష్ట్రంలో ప్రస్తుతం 12,751 గ్రామ పంచాయతీలు (కొత్తగా ఏర్పాటు చేసినవి కలిపితే మొత్తం 12,772) ఉన్నాయి. మొత్తంగా 12,772 మంది సర్పంచ్‌లను, సుమారు 1.27 లక్షల మంది వార్డు సభ్యులను ప్రజలు ఎన్నుకోవాల్సి ఉన్నది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం (2018) ప్రకారం సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత పర్సన్ ఇన్‌చార్జిలను నియమించే అవకాశం లేదు. దీంతో పాటు సకాలంలో ఎన్నికలు జరగకపోతే గ్రామ పంచాయితీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించాల్సి ఉంటుంది.

**పంచాయతీ ఎన్నికల ప్రతిపాదనలు**

భారత రాజ్యాంగం ప్రకారం పంచాయతీరాజ్ సంస్థల ఐదేళ్ల పదవీకాలం ముగిసేలోపే తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందే ఎన్నికలు పూర్తి చేయాలి. ఈ క్రమంలో రాష్ట్రంలో జనవరి లేదా ఫిబ్రవరిలో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ప్రభుత్వానికి గతంలోనే ప్రతిపాదనలు పంపినట్టు తెలిసింది. కానీ దీనిపై గత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. ఆ వెంటనే లోకసభ ఎన్నికలు వచ్చిన నేపథ్యంలో కనీసం ఆరు నెలల వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోయింది. దీంతో అప్పటివరకు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించింది.

**అక్టోబర్ తర్వాత.**

పంచాయతీ ఎన్నికలు తొందరగా నిర్వహించాలని కేంద్రం సూచిస్తూ ఉంటే అక్టోబర్ తర్వాత నిర్వహిస్తే బాగుంటుందనే అభిప్రాయం కాంగ్రెస్ నేతల నుంచి వ్యక్తమవుతున్నది. బీసీ రిజర్వేషన్ల ఖరారుపై ఆధారపడి ఎన్నికల తేదీలు ఫిక్స్ కావాల్సి ఉంటుంది. బీసీ జనాభా దామాషా మేరకు రిజర్వేషన్ల ఖరారు చేయాల్సి ఉన్నందున క్షేత్రస్థాయి అధ్యయనం, ప్రజాభిప్రాయ సేకరణ జరగాల్సి ఉన్నది. మొత్తం రిజర్వేషన్లు 50% మించొద్దని సుప్రీంకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగబద్ధంగా జనాభా దామాషా ప్రకారం పోగా మిగిలింది బీసీలకు కేటాయించాల్సి ఉంటుంది. రిజర్వేషన్ ఖరారులో ఏ మాత్రం తేడాలొచ్చినా అది కోర్టుకు చేరి మొత్తం ఎలక్షన్ పైనే ప్రభావం చూపుతుందన్నది ప్రభుత్వ ఆందోళన. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 34% నుంచి 23 శాతానికి తగ్గించి 2019లో స్థానిక ఎన్నికలను నిర్వహించడంతో పలువురు కోర్టుకు వెళ్లారు.



### భారత్ మండపం నుంచి హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ

**జెండా ఊపి ప్రారంభించిన ఉపరాష్ట్రపతి**

న్యూ ఢిల్లీ, ఆగష్టు 13 (తీన్మార్ న్యూస్): మంగళవారం ఉదయం న్యూఢిల్లీలోని భారత్ మండపం నుంచి హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీని ఉపాధ్యక్షుడు జగదీప్ ధన్‌ఖర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కూడా పాల్గొన్నారు. మేజర్ ధ్యాన్ చంద్ నేషనల్ స్టేడియంలో ర్యాలీ ముగుస్తుంది. హర్ ఘర్ తిరంగ ప్రచారం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగం, ఇది దేశవ్యాప్తంగా త్రివర్ణ పతాకాన్ని ఇళ్లలోకి తీసుకురావడానికి రూపొందించబడింది.

## కృష్ణా జలాలపై ఏపీ వింత వాదన

**మొదటి పేజీ తరువాయి**

ఇరిగేషన్‌తో ఏ మాత్రం సంబంధం లేని మైనింగ్, తలసరి ఆదాయం, సింగరేణి కాలరీస్, హైటెక్ సిటీ వంటి విషయాలను ప్రస్తావించింది. ఏపీలోని కృష్ణా డెల్టాలో సారవంతమైన భూములున్నాయని, వాటిలో వరి తప్ప వేరే ఏవీ పండవని, అందుకే నీళ్లివ్వాలని పేర్కొంది. అదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో అత్యంత విలువైన ఖనిజ సంపద ఉన్నదని పేర్కొంది. "తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో బొగ్గు, సున్నపురాయి, బాక్సైట్, మైకా వంటి విలువైన ఖనిజాలున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఖనిజసంపదలో 79 శాతం ఆయా జిల్లాల నుంచే వచ్చేది. పరిశ్రమల అవసరాలు, విద్యుదుత్పత్తి కోసం సింగరేణి బొగ్గును తవ్వుతున్నది. తెలంగాణకు బయ్యారంలోని ఇనుప ఖనిజంతో లక్షల కోట్ల ఆదాయం వస్తుంది. రంగారెడ్డిలో గ్రానైట్, మహబూబ్‌నగర్‌లో కింబర్లైట్ పైప్ (వజ్రాలు) వంటి నిక్షేపాలున్నాయి. అయితే, ఆ రాష్ట్రంలో పంటలు పండే భూములు తక్కువైనా ఇలాంటి విలువైన ఖనిజాలు మాత్రం అత్యధికంగా ఉన్నాయి. అక్కడ పరిశ్రమలూ ఎక్కువగా ఉన్నాయి. వాటితో ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నది. ప్రజలూ ఆర్థికంగా బలోపేతమవుతున్నారు" అని కౌంటర్‌లో ఏపీ తెలిపింది.

**తెలంగాణ మిగులు రాష్ట్రమని కామెంట్**

విభజన సమయంలో తెలంగాణ మిగులు రాష్ట్రమని కౌంటర్‌లో ఏపీ పేర్కొన్నది. ఐటీ హబ్‌గా పేరున్న హైదరాబాద్ లాంటి రాజధాని తెలంగాణకు ఉన్నదని, ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని, తద్వారా యువతకు ఉపాధి లభిస్తున్నదని చెప్పింది. తమ రాష్ట్రానికి కనీసం రాజధాని కూడా లేదని, అమరావతిలో నిర్మించుకుంటున్నామని తెలిపింది. ఏపీతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం కూడా చాలా ఎక్కువని పేర్కొన్నది. నిరుడు ఏపీ తలసరి ఆదాయం 2.19 లక్షలైతే తెలంగాణ తలసరి ఆదాయం రూ.3.17 లక్షలుగా ఉందని తెలిపింది. ఈ విషయంలో తెలంగాణతో ఏపీకి పోలికే లేదని చెప్పింది. అదే సమయంలో ఇరిగేషన్‌కు నీటి వనరుల వినియోగం విషయంలోనూ ఏపీతో తెలంగాణకు పోలికే ఉండరాదని స్పష్టం చేసింది. తమది వ్యవసాయాధారిత రాష్ట్రమని, ఆ దిశగా వ్యవసాయ రంగ ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందని కౌంటర్‌లో ఏపీ పేర్కొనడం గమనార్హం.

**తెలంగాణ వాదన అర్థరహితమన్న ఏపీ**

కృష్ణా నీళ్లలో ఎక్కువ భాగం కావాలన్న తెలంగాణ వాదన అర్థరహితమని, అన్యాయమని కౌంటర్‌లో ఏపీ పేర్కొంది. కేడబ్ల్యూడీటీ 1, 2లు తీసుకున్న నిర్ణయాలకు విరుద్ధమంది. పారిశ్రామికంగా, ఖనిజ సంపదపరంగా, ఆర్థికపరంగా తెలంగాణ అభివృద్ధి పథంలో ఉందని తెలిపింది. తెలంగాణను కేవలం ఇరిగేషన్ విషయంలో ఏపీతో పోలిస్తే వెనుకబడి ఉందని మాట్లాడడం తప్పుదోవ పట్టించినట్టవుతుందని పేర్కొంది. నీటి వాటాలను కాపాడుకునే హక్కు తమకున్నదని వాదించింది. నీటి వాటాల విషయంలో తెలంగాణవి గొంతెమ్మ కోరికలని ఏపీ వాదించింది. 811 టీఎంసీల నికర జలాల్లో 555 టీఎంసీలు ఎలా ఇస్తారని ప్రశ్నించింది. అందుకు తాము ఒప్పుకోమంది. "65 శాతం లభ్యత ఆధారంగా అదనంగా 43 టీఎంసీలు ఇవ్వడానికి అంగీకరించం. యావరేజ్ ఫ్లోస్ కింద 145 టీఎంసీల్లో 120 టీఎంసీల వాటా ఇవ్వొద్దు. పోలవరం నుంచి కృష్ణాకు తరలించే 45 టీఎంసీల నీటిలో ఒక్క బొట్టు కూడా ఇచ్చేది లేదు. కృష్ణా బేసిన్ అవతల తెలంగాణ నిర్మిస్తు న్న ప్రాజెక్టులను నియంత్రించాలి. 1976 తర్వాత బేసిన్ అవతల నిర్మించిన ఏ ప్రాజెక్టుకూ కేటాయింపులు చేయొద్దు. 2,578 టీఎంసీల నీటి లభ్యత తర్వాత మిగులు జలాలను వాడుకు నే హక్కు తెలంగాణకు ఇవ్వాలన్న వాదనతో ఏకీభవించం. కృష్ణా నదిపై ఏపీ కడుతున్న ప్రాజెక్టులను అడ్డుకోవాలన్న ఆ రాష్ట్ర వాదనను కొట్టివేయాలి అని కౌంటర్‌లో ఏపీ పేర్కొంది.

## రాష్ట్రంలో రాగల మూడురోజుల పాటు వర్షాలు

**మొదటి పేజీ తరువాయి**

తెలిపింది. సోమవారం నాటి ద్రోణి రాయలసీమ కొమొరిన్ ప్రాంతం వరకు విస్తరించి సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని పేర్కొంది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు పలుచోట్ల ఉరుములు, మెరుపులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం వరకు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఇదిలా ఉండగా గడిచిన 24 గంటల్లో హైదరాబాద్ సహా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తెలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, జయశంకర్, నల్గొండ, హైదరాబాద్ జీహెచ్‌ఎంసీలో వర్షం కురిసింది. అత్యధికంగా హైదరాబాద్ నగర పరిధిలోని ఖైరతాబాద్‌లో 8.3 సెంటీమీటర్ల వర్షాపాతం రికార్డయ్యింది.

# ఈ-పాస్ మెషీన్‌లో స్వైప్ చేసి సరుకులు తీసుకొనేలా ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి**

భావిస్తున్నది. ఈ పాస్ మెషీన్‌లో స్వైప్ చేసి రేషన్ తీసుకునేలా ఈ కార్డులను తీసుకురావాలని ఆలోచన చేస్తున్నది. ఏటీఎంలో కార్డు పెట్టి డబ్బులు తీసుకున్నంత ఈజీగా రేషన్ సరుకులు తీసుకునే వెసులుబాటు కల్పించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఇప్పటికే సివిల్ సప్లయ్స్ అధికారుల బృందం హర్యానా, ఉత్తరప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో అధ్యయనం చేసినట్టు సమాచారం. ఒక ఐడీ కార్డు పరిమాణంలో ఉండే స్వైపింగ్ కార్డులను రూపొందించి అందులో ఒక చిప్‌ను అమర్చాలని ప్రభుత్వం డిసైడ్ అయినట్టు సమాచారం. ఈ పాస్ మెషిన్‌లో స్వైప్ చేయగానే చిప్ యాక్టివేట్ అయ్యేలా కార్డును డిజైన్ చేయనున్నారు. యాక్టివేట్ అయిన చిప్‌లో రేషన్ కార్డు లబ్ధిదారుల వివరాలతో సహా పూర్తి సమాచారం స్వైపింగ్ మెషీన్ మానిటర్ పై డిస్ ప్లే అవుతుంది. ఈ విధానం అమల్లోకి వస్తే రేషన్ షాపుల్లో జరిగే మోసాలను అరికట్టడంతోపాటు డూప్లికేషన్ తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తున్నది.

**కొత్త కార్డుల జారీ దిశగా సర్కారు చర్యలు**

రాష్ట్రంలో గత దశాబ్ద కాలంగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో లక్షలాది మంది ఎదురు చేస్తున్నారు. తాజాగా, రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు ఇవ్వాలని సర్కారు నిర్ణయం తీసుకున్నది. దీనిపై ఇటీవలే సివిల్‌సప్లయ్స్‌మంత్రి ఉత్తమ్ కుమార్ చైర్మన్ గా ముగ్గురు సభ్యులతో కేబినెట్‌సబ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇటీవలే ఈ కమిటీ తొలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రేషన్ కార్డు, హెల్త్ కార్డులకు అర్హతలు, విధివిధానాలు, వార్షిక ఆదాయ పరిమితిపైనే మంత్రివర్గ ఉప సంఘం ప్రధానంగా చర్చించింది. కొత్త కార్డుల జారీకి దరఖాస్తులు ఎప్పటి నుంచి స్వీకరించాలనే దానిపై త్వరలో విధివిధానాలను జారీ చేయనున్నారు.

**సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పర్ట్స్‌తో సబ్ కమిటీ చర్చలు**

గ్రెయిన్ ఏటీఎంల తరహాలో రేషన్ కార్డులు రూపొందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏటీఎం కార్డుల తరహాలో ఉండే ఈ కార్డులకు ప్రత్యేకమైన మైక్రో చిప్‌ను అనుసంధానం చేయనున్నారు. ఈ ప్రక్రియకు సంబంధించి సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పర్ట్స్‌తో కేబినెట్ సబ్ కమిటీ మాట్లాడింది. ఈ తరహా కార్డుల రూపకల్పన, జారీకి సంబంధించి సాధ్యాసాధ్యాలపై మంత్రి వర్గ ఉపసంఘం చర్చించింది. కొత్త రేషన్ కార్డులను ఏటీఎం కార్డుల తరహాలో తీసుకురావొచ్చని సాఫ్ట్‌వేర్ నిపుణులు కేబినెట్‌సబ్ కమిటీకి సూచించారు. ఈ నేపథ్యంలో ఈ రేషన్ కార్డులను వీలైనంత త్వరగా రేషన్‌లబ్ధిదారులకు అందించేందుకు సర్కారు సన్నాహాలు చేస్తున్నది.

**ఇప్పటికే పలు రాష్ట్రాల్లో అమలు**

ఇప్పటికే పలు రాష్ట్రాల్లో డిజిటల్ రేషన్ కార్డులు వినియోగిస్తున్నారు. ప్రధానంగా హర్యానా రాష్ట్రంలో ఏటీఎం కార్డుల తరహాలో ఉండే డిజిటల్ రేషన్ కార్డ్స్ విధానం విజయవంతంగా అమలవుతున్నది. ఉత్తరప్రదేశ్‌లో బార్ కోడ్ తరహాలో రేషన్ కార్డుల విధానం అమల్లో ఉంది. ఒడిశాలో ఏటీఎం తరహాలో ఉండే రేషన్ కార్డులను అమలు చేయడానికి అక్కడి ప్రభుత్వం ప్లాన్ చేస్తున్నది. గ్రెయిన్ ఏటీఎంల పేరుతో ఒడిశాలో కొత్త రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతున్నది. రాష్ట్రంలోనూ ఇదే తరహాలో డిజిటల్ విధానంతో రేషన్ కార్డులను అమలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# లీవ్ ఇండియా ఎందుకు...

భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం.. ఇది ఎప్పటి నుంచో చదువుతున్నదే. ప్రపంచ దేశాలతో ఎన్నో విషయాల్లో పోటీ పడుతున్న భారత్ అభివృద్ధి చెందిన దేశం అని ఎప్పుడు అనిపించుకుంటుందోనని చాలా మంది ఎదురుచూస్తున్నారు. అంతరిక్షం, క్రీడలు, ఇతర విషయాల్లో భారత్ మిగతా దేశాల కంటే మెరుగైనప్రతిభను కనబరుస్తుంది. కానీ మానవ వనరుల అభివృద్ధి విషయంలో రోజురోజుకు క్షీణిస్తుంది. ఇది గ్రహించిన చాలా మంది తమ భవిష్యత్ కోసం దేశాన్ని విడిచి వెళుతన్నారు. ఉన్నత చదువులకోసమని విదేశాలకు వెళ్తున్న యువత అక్కడే సెటిలవుతోంది. ఇక్కడి నుంచి తమ కుటుంబాన్ని తీసుకెళ్లి విదేశీ పౌరులుగా మారుతున్నారు. ప్రస్తుతం పలు దేశాల్లో భారత్ సంతతికి చెందిన వారే మంచి పొజిషన్లో ఉన్నారు. ముమ్ముందు మరింత మంది ఇలాంటి వారు కనిపిస్తారు. అయితే భారత్ నుంచి ఇలాంటి నైపుణ్యం ఉన్నవారు ఎందుకు తరలిపోతున్నారు? భారత్ లో ఉన్న మైనస్ ఏంటి? ఆ వివరాల్లోకి వెళితే..2024 కేంద్ర బడ్జెట్ ను ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్ ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ సందర్భంగా పన్ను విధానంలో మార్పులు చేశారు. స్టాండర్డ్ డిటక్షన్ రూ.50 వేల నంచి రూ. 75 వేలకు పెంచారు. ఇదే సమయంలో దీర్ఘ కాలిక పెట్టుబడులపై 12 శాతం, స్వల్ప కాలిక మూలధన లాభాలపై 20 శాతం పెంచారు. దీంతో చాలా మంది యువత ఈ పన్నుల భారం పడలేకపోతుందని తెలుస్తోంది. కొందరు ఉన్నతంగా ఎదగాలని చూసినా వారికి పన్నుల రూపంలో అడ్డు తగులుతున్నట్లు తెలుస్తోంది. మిగతా దేశాలతో పోలిస్తే భారత్ లో నైపుణ్యం కలవారు ఎక్కువ. అందుకే చాలా దేశాలు ఇండియాకు చెందిన వారు నియమించుకుంటున్నారు. భారత్ కంటే ఎక్కువ స్థాయిలో వేతనాలు అందిన్నూ వన్ను మినహాయింపు ప్రకటిస్తున్నారు. 2023 లెక్కల ప్రకారం భారత్ నుంచి 13.2 లక్షల మంది 68 దేశాలకు ఉన్నత విద్యకోసం తరలివెళ్లారు. వీటిలో అత్యధికంగా కెనడాలో 4.27 లక్షల మంది భారతీయ విద్యార్థులు ఉన్నారు. ఆ తరువాత అమెరికాలో 3.51 లక్షలు, యూఏఈలో 2.47 లక్షలు, ఆస్ట్రేలియాలో 1.25 లక్షల మంది తరలివెళ్లారు. దశాబ్ద కాలంలో భారతీయ పౌరులపై ప్రభుత్వాలు అధిక పన్నుభారం వేస్తున్నాయి. కొందరు మెరుగైన ఉద్యోగాలు సాధించినప్పటికీ వారికి వచ్చే ఆదాయంలో పన్ను చెల్లించడమే ఎక్కువవుతోంది. ఈ కారణంగా విదేశాలకు వెళ్తున్నారు. ఇప్పటి వరకు విదేశాలకు వెళ్లిన వారు తమ కుటుంబాలను తీసుకెళ్తే 1 కోటి జనాభా తగ్గే అవకాశం ఉంది. అంతేకాకుండా విదేశాల్లో చదివే విద్యార్థులు తమ విద్య కోసం రూ.33 కోట్లు వెచ్చిస్తున్నారు. భారత్ ఈ ఆదాయాన్ని కోల్పోతున్నట్లే చెప్పారు. అయితే మెరుగైన విద్య అందిస్తూ పన్నుల భారం తగ్గిస్తే ఈ ఆదాయం వచ్చే అవకాశం ఉందని కొందరు ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇక 2020లో భారత పౌరసత్వం వదులుకున్న వారి సంఖ్య 85,256. 2019లో ఇది 1,44,017. 2015 నుంచి 2020 మధ్య 8 లక్షల మందికి పైగా ప్రజలు భారత పౌరసత్వాన్ని వదులుకున్నారు. కరోనా వల్ల 2020లో ఈ సంఖ్య తగ్గినట్లుగా కనిపిస్తోంది. '2021లో విదేశాల్లో పౌరసత్వం తీసుకున్న వారి సంఖ్య పెరిగినట్లు కనిపించడానికి కారణం కరోనా. 2020లో కరోనా వల్ల సిటిజెన్‌షిప్ లభించని వారికి ఆ తరువాత ఏడాది లభించింది' అని విదేశీ వ్యవహారాల నిపుణుడు హర్ష్ పంత్ తెలిపారు చిన్నచిన్న దేశాలు కూడా వ్యాపారం చేసుకోవడానికి మంచి అవకాశాలు కల్పిస్తున్నాయి. ఆయా దేశాల్లో ఇప్పటికే స్థిరపడ్డ బంధువుల సాయంతో కొందరు అక్కడకు వెళ్తున్నారు' అని హర్ష్ పంత్ వివరించారు. జర్నలిస్ట్ అయిన హరేంద్ర మిశ్ర, 22 ఏళ్లుగా ఇజ్రాయెల్‌లో ఉంటున్నారు. తనకు భారత్‌తో చాలా ఎమోషనల్ అటాచ్‌మెంట్ ఉందని, అందువల్లే ఇండియా పౌరసత్వాన్ని వదులుకోలేక పోతున్నానని ఆయన అన్నారు. ఆయన భార్యది ఇజ్రాయెల్. వారి ఇద్దరు పిల్లలు అక్కడే పుట్టారు. వారికి ఆ దేశ పౌరసత్వం ఉంది.'ఇండియా పాస్‌పోర్ట్ వల్ల ఒక సమస్య ఉంది. చాలా దేశాలకు వెళ్లాలంటే వీసా తీసుకోవాల్సి ఉంటుంది. లండన్ వెళ్లాలంటే నేను తప్పకుండా వీసా తీసుకోవాలి. కానీ ఇజ్రాయెల్ పాస్‌పోర్ట్ ఉంటే వీసా అవసరం లేదు. వీసా కోసం దరఖాస్తు చేసుకోవాలన్నా ఇక్కడ ఆఫీసు లేదు. స్టాంపింగ్ కోసం ఇస్తాంబుల్ పోవాల్సి ఉంటుంది. అక్కడికి వెళ్లి రావడానికి చాలా ఖర్చు అవుతుంది. నేను సెంటిమెంటల్‌గా భారత పౌరసత్వం ఉంచుకున్నా. కానీ దాని వల్ల నాకు అంతకు మించి పెద్ద ప్రయోజనం ఏమీ లేదు' అని హరేంద్ర మిశ్ర వివరించారు. ప్రస్తుతం భారత్ పాస్‌పోర్ట్‌తో వీసా లేకుండా 60 దేశాల వరకు వెళ్లొచ్చు. ఇతర దేశాల పాస్‌పోర్టులతో పోలిస్తే ఇది తక్కువే. పాస్‌పోర్ట్ ర్యాంకుల్లో 199 దేశాల్లో 87వ స్థానంలో భారత్ ఉంది. ఈ పన్ను విధానంలో మార్పులు తీసుకురాకపోతే ముమ్ముందు భారత్ లో నైపుణ్యం కలిగిన విద్యార్థులు కనిపించరని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మానవ వనరుల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కొందరు కోరుతున్నారు

# గోల్కొండ కోటలో మోగనున్న సతీష్ దప్పు కళా బృందం దరువు

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అవకాశం మా అదృష్టం
## దప్పు కళాకారుడు అమరవరపు సతీష్





గరిడేపల్లి, ఆగస్ట్ 13 (తీన్మార్ న్యూస్): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ దప్పు కళా బృందం మహిళా దప్పు కళాకారులూ గురువారం పాల్గొంటున్నారు. సతీష్ దప్పు కళా బృందం రాష్ట్ర రాజధాని గోల్కొండ కోట హైదరాబాద్ లో జరిగే వేడుకల్లో ప్రతిభను చాటనున్నారు. తెలంగాణ రాష్ట్రం తరపున తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డా. మామిడి హరికృష్ణ సహకారంతో అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ సౌజన్యంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో దప్పు ప్రదర్శనకీ అవకాశం రావడం సంతోషకరం అని దప్పు కళాకారుడు సతీష్ అన్నారు. మహిళలే దప్పులు కొట్టడం పల్లెటూరు నుండి రాష్ట్ర రాజధానిలో దప్పు కొట్టడం ఆనందంగా ఉంది అని మాస్టర్ అమరవరపు సతీష్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. గోల్కొండ కోటలో పాల్గొనే దప్పు కళాకారులూ అందరు హుజుర్నగర్ నియోజకవర్గానికి చెందిన వారే కావడం సంతోషకారంగా ఉన్నది అని ఆనందం వ్యక్తం చేశారు.

# పోలీసుల విధులు బేష్

## సిబ్బందికి అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీ



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో పెబ్బేరు బస్టాండ్ సమీపంలో సోమవారం రాత్రి పెబ్బేరు పోలీసులు గస్తీ (బీట్) నిర్వహిస్తుండగా బస్టాండ్ సమీపంలో ఒక వ్యక్తి ఒక షాపు ముందర అనుమానాస్పదంగా తిరుగుతుండగా అట్టి వ్యక్తిని విచారించి ఎవరు నీవు అని అడగగా అతను పోలీసు వారిని చూసి అక్కడ నుంచి పరిగెత్తి పోయినాడు అనుమానం వచ్చి అట్టి షాపు ను పరిశీలించి చూడగా షాపు యొక్క షట్టర్ కొద్దిగా తీసి ఉండటంతో అక్కడ వెళ్లి చూడగా లోపల ఇద్దరు వ్యక్తులు దొంగతనం చేస్తుండగా పోలీసు వారు పట్టుకొని పెబ్బేర్ పోలీస్ స్టేషన్ నందు అప్ప చెప్పినారు. డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ రాములు నాయక్,కానిస్టేబుల్ రవి కుమార్, హోంగార్డ్స్ కరుణాకర్ గౌడ్, మరియు డ్రైవర్ మహేష్ లను ఎస్పీ శాలువాతో సత్కరించి అభినందించరు. అట్టి ఇద్దరి వ్యక్తులను పోలీస్టేషన్కు తీసుకొని వెళ్ళి విచారించగా వారు మేము షాపుల యొక్క దొంగతనాలు చేసేటందుకు పెబ్బేరుకు వచ్చినామని తెలిపారు. వారు దొంగతనం చేయడానికి ఉపయోగించినటువంటి ఒక ఇనుప రాడును స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేయడం జరిగింది. అందులో భాగంగానే ఎస్పై ఆదేశాల మేరకు విధులు సక్రమంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని, వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపీఎస్ పోలీసులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ వనపర్తి జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ ముని ఆర్ఐ లు అప్పలనాయుడు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలి
## పిడిఎస్యు ఆధ్వర్యంలో డిమాండ్



ఆత్మకూర్, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని పిడిఎస్యు వనపర్తి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐకి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా విద్యార్థులకు ఫీజులు బకాయిలు చెల్లించకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వం చెల్లించే స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్లపై ఆధారపడిని విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. ఫీజులు బకాయిలు ఉండడంతో విద్యార్థులు ఉన్నత చదువులు మధ్యలోనే ఆపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే డిగ్రీ, ఇంజనీరింగ్, బిఈడి, ఇంటర్ వృత్తి వైద్య కళాశాలలో మూసివేతకు దగ్గర్లో ఉన్నాయని అన్నారు. ఫీజులు రాకపోవడంతో ప్రైవేట్ యజమానిలో ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్ ఇస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ యజమానులు అప్పులు చేసే విద్యార్థులకు చదువులు చెప్పలేకపోతున్నామని అంటున్నారని అన్నారు. గత కేసిఆర్ పాలనలో విద్యార్థులు గోసపడ్డారని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజులు చెల్లించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు నరేందర్, నవీన్, మధు, కిరణ్, నరసింహ, గణేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలపై స్పందించని మున్సిపాలిటీ అధికారులు

## స్వయంగా ముందుకు వచ్చి పార పట్టిన దయానంద్ ముదిరాజ్



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణ క్రీడా ప్రాంగాణంలో ఏపుగా పెరిగిన మొక్కలు, గడ్డి విద్యార్థులకు, వాకర్స్, క్రీడాకారులకు ఇబ్బంది పడుతున్నారని మూడు రోజులుగా మున్సిపాలిటీ కమిషనర్, శానిటైజేషన్ ఇన్స్పెక్టర్ కి చరవాణి ద్వారా సమాచారం అందిస్తున్న స్పందన లేదునీ కంటెస్టెంట్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరాజ్ పత్రిక ముఖంగా తెలిపారు. మునిసిపల్ కమిషనర్ కి ఆదివారం రోజు చరవాణి ద్వారా సమాచారం అందించగా సోమవారం రోజు శుభ్రం,చేపిస్తామనీ ఇప్పటివరకు మున్సిపల్ కార్మికులను ఎవరిని పంపలేదు, శానిటైషన్ ఇన్స్పెక్టర్ కి సమాచారం ఇవ్వగా సిబ్బంది,జేసీబీ లు అందుబాటులో లేవు అంటానారు అని



తెలిపారు. కార్మికులు తో శుభ్రం చేపించండి అంటే అధికారుల వత్తిడి వల్ల జవాన్ లు కూడా రావట్లేదని స్వయం గా వనపర్తి నియోజకవర్గ కాంటెస్టేడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ పార పట్టి క్రీడా ప్రాంగణంలో శుభ్రతకు పూనుకున్నారు. వనపర్తి మున్సిపాలిటీలో ఏం జరుగుతుందని ప్రశ్నర్థకంగా మిగిలిపోయింది, అధికారులు ప్రజల పన్నుల తో జీతం తీసుకున్నప్పుడు ప్రజా సమస్య స్పందించాలి. ఈ మధ్య కాలంలో కొందరు అధికారులు ఏ చిన్న పని పై ఆఫీస్ కి వెళ్లిన కలెక్టర్ ఆఫీస్ లో మీటింగ్ ఉంది బిజీగా ఉన్నాము అంటున్నారు. కొందరూ అధికారులు కలెక్టర్ మీటింగ్ పేరు చెప్పి విధుల్లో నిర్లక్ష్యం చేస్తున్నారని అనుమానాలు, తలేతున్నాయి. ఇలాంటి వారిపై కలెక్టర్ దృష్టి సాగించాలని కోరారు. వనపర్తి లో మున్సిపల్ కార్మికుల సిబ్బంది కొరత ఉందని తెలుపుతున్న ప్రభుత్వం ఎందుకు స్పందించట్లేదు, ప్రజలు ఇలా ఇబ్బంది పడాల్సిందేనా దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు.

# నేడు ఆత్మకూర్ బంద్ హిందు వాహిని పిలుపు



ఆత్మకూర్, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా బుధవారం వనపర్తి జిల్లా ఆత్మకూర్ బంద్ ఆత్మకూరు పట్టణ హిందూ వాహిని పిలుపునిచ్చింది. ఈ మేరకు మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో హిందూవాహిని కార్యకర్తలు సమావేశం అయ్యారు. ఈ బంద్ కు ఆత్మకూరు పట్టణ ప్రజలు సహకరించాలని హిందూ వాహిని కార్యకర్తలు కోరారు.

# నూతన డిఐఈఓ కు సత్కారం



ఆత్మకూర్, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా నూతన డిఐఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఏ అంజయ్యను వనపర్తి జిల్లా అధ్యాపక సంఘ నాయకులు ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో మరియు అధ్యాపక బృందం ఆధ్వర్యంలో ఘన సత్కారం చేశారు. శాలువాతో సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యాపక బృందం శ్రీనివాసులు, కవిత, చంద్రశేఖర్ రెడ్డి, సుహాసిని, లావణ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మన్నెమ్మకు ఆర్థిక సహాయం అందజేసిన కేశం నాగరాజు గౌడ్



ఆత్మకూరు, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం పిన్నంచర్ల గ్రామానికి చెందిన అజ్జపాగ మన్నెమ్మ గత కొన్ని రోజుల నుంచి దయాలసిస్కు తో బాధపడుతుంది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ అధికార ప్రతినిధి రాష్ట్ర గీత సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ ఆమె అనారోగ్య చికిత్స నిమిత్తం తమ వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో కృష్ణ కాంత్, మన్మోహన్, కిరణ్ కుమార్ ,వినోద్, అశోక్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

# సర్కార్ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు



## కాప్రా తహశీల్దార్ సుచరిత హేచ్చరిక

జవహర్ నగర్, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): జవహర్నగర్ కార్పొరేషన్లోని సర్కారు భూములకు కంచెలు వేసి కాపాడుతున్నామని, కబ్జాదారులు ప్రభుత్వ భూముల జోలికివస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జవహర్నగర్ కార్పొరేషన్లోని చెన్నాపురం, లక్ష్మినర్సింహాకాలనీ, వికలాంగుల కాలనీ ప్రాంతాల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తహశీల్దార్ సుచరిత ఆధ్వర్యంలో మంగళవారం జేసీబీ సాయంతో నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుచరిత మాట్లాడుతూ పభుత్వ సెలవు దినాలను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు రెచ్చిపోతున్నారని, ప్రభుత్వ భూముల్లో అక్రమ లేఅవుట్లు వేస్తూ అమాయక పేదలకు విక్రయిస్తున్న వారిపై నజర్ పెట్టామని, అలాంటివారిని వదిలేదీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సిబ్బంది కాశీరాం, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సంబరాలకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**హలో మాదిగ - చలో హైదరాబాద్ కార్యక్రమం**



ఆత్మకూర్, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పున సంతోషం వ్యక్తపరుస్తూ నేడు హైదరాబాద్ గడ్డపై జరగబోయే విజయోత్సవ సంబరాలకు ఆత్మకూరు ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక పట్టణ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావు చౌరస్తా నుండి హలో మాదిగ – చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఎన్నో ఘర్షణలను సంఘర్షణలను ఓడించి దేశ నుదుటిమీద మాదిగల సంతకం పెట్టిన మహావీరుడు మందకృష్ణ మాదిగ హైదరాబాద్ గడ్డపై కి వస్తున్న సందర్భంగా ఇట్టి కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులు భారీ ఎత్తున బయలుదేరారు. ఎంఎస్పీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు అజ్జపాగ లక్ష్మణ్ మాదిగ, ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుముల సొంబాబు, మండల అధ్యక్షులు దండు శ్రీనివాసులు, ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు కట్టెలమండి రాజు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు రేవల్లి శ్రీను,కృష్ణ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కిషోర్, బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు టి జానకి రాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు గాలిపంపు శ్రీను, వేణు,పట్నం కురుమూర్తి, అమాలి వెంకటన్న, బోరెల్లి రాము, దండు రవి, జగదీష్, సిద్దు, అశోక్, శివకుమార్, శివ, ప్రకాష్,అమాలి వెంకటేష్, చందు, మొగిలి, కొండన్న, ఆటో పరమేష్, డ్రైవర్ రవి, మహేష్,అమాలి రవి తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను ఖండిస్తున్నాం

**సిపిఐ ధనుంజయ నాయుడు**



పాలకవీడు, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): బంగ్లాదేశ్లో హిందువుల పైన ఇతర మైనారిటీ వర్గాలపైన జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. మంగళవారం నాడు ఆయన పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముల్ల జానయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను తో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ భారత ప్రభుత్వం అంతర్జాతీయంగా ఈ అంశాన్ని లేవనెత్తాలని, ప్రస్తుత బాంగ్లాదేశ్ ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్ నాయకత్వంలో పరిస్థితి మెరుగుపడాలని సిపిఐ ఆశిస్తున్నది అని బంగ్లాదేశ్ లో మైనారిటీ మతస్థులైన హిందువులు బౌద్ధులు క్రైస్తవులు అహ్మదీయులు పై దాడులు నిలిపివేయాలని, ముఖ్యంగా హిందువులనే టార్గెట్ చేస్తున్న దాడులు ఆపి వారికి భద్రత కల్పించాలని ఆయన కోరారు. ఆ దేశంలో శాంతి భద్రతలు పూర్తిగా నిర్వీర్యం అయినందున గత కొద్ది రోజులుగా హిందూ దేవాలయాలను మతపర మైన స్థలాలు వ్యాపార సంస్థలు మైనారిటీల ఇళ్లు దెబ్బతిన్నాయని మానవ హక్కులు హరించి వేస్తున్న విషయాన్ని ఐక్యరాజ్యసమితి గమనించి తగు చర్యలు చేపట్టాలని, ప్రపంచంలోని ఏ దేశంలో అయినా ఏ మతస్థులైనా మైనార్టీ వర్గాలపై దాడులు చేసి వారిని భయభ్రాంతులకు గురిచేసి వారి మాన ప్రాణాలను దోచుకొని వారి ఆస్తులు వారి మతపరమైన వారి నమ్మకాలపై దాడులు చేయటం సరి కాదని, ఎవరికి నచ్చిన దేవుడిని వారు పూజించుకుంటారని వారికి ఇష్టమైన మతంలో చేరతారని అంత మాత్రాన మైనారిటీ మతస్తులపై దాడి చేయడానికిఎవరికీ హక్కు లేదని మైనారిటీ మతస్తులకు అండగా ఉంటామని ఆయన తెలిపారు

# దేశభక్తిని నింపేలా సీఆర్పీఎఫ్ జవాన్ల తిరంగయాత్ర

**సీఆర్పీఎఫ్ జవాన్ల ఆధ్వర్యంలో ఉత్సాహంగా సాగిన తిరంగ యాత్ర**



జవహర్ నగర్, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): స్వతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ దేశభక్తిని చాటుతూ సీఆర్పీఎఫ్ జవాన్ల తిరంగ యాత్ర ఉత్సాహంగా సాగింది. మంగళవారం జవహర్ నగర్ కార్పొరేషన్లోని సీఆర్పీఎఫ్ నుంచి మల్లెలగూడ, అరుంధతినగర్ ప్రాంతాల్లో సీఆర్పీఎఫ్ జవాన్లతో తిరంగ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఆర్పీఎఫ్ అధికారులు మాట్లాడుతూ జవాన్లు దేశం కోసం ప్రాణాత్యాగానికైన వెనుకడుగు వేయరని, దేశ భద్రతే జవాన్ల లక్ష్యమని అన్నారు. ప్రతి ఒక్కరిలో స్వతంత్ర్య స్ఫూర్తి ఉప్పొంగాలని, ఎందరో త్యాగధనుల పుణ్యమే పౌరులు స్వేచ్ఛాగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. జవాన్ల రక్తంలో దేశభక్తి నరనరాన ఇమిడి ఉంటుందని, దేశ సేవలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. సీఆర్పీఎఫ్ క్యాంపస్ ప్రాంతమంతా జవాన్ల బైక్ ర్యాలీ, నినాదాలు చేస్తుండటంతో ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

# తుది దశ పనులకు చేరుకున్న పెద్దమోరి నిర్మాణ పనులు



హన్మకొండ, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): తుది దశ పనులకు చేరుకున్న నయిం నగర్ (పెద్దమోరి) నిర్మాణ పనులను పరిశీలించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కమిషనర్ తానాజీ వాకడే జరుగుతున్న పనులను మొత్తం కలియ తిరిగి పరిశీలించారు. నిర్ణత సమయానికి అందేలా పనులను వేగవంతం చేయాలనీ సూచించారు. ఇటు బ్రిడ్జి నిర్మాణ పనులు మరియు సైడ్ కాలువ పనులు బ్రిడ్జికి ఇరువైపులా సుందరికరణ పనులు సమపాలుగా చేయాలనీ తెలిపారు. నిర్మాణ దశలో ప్రజలకు పాదాచార మార్గాన్ని కూడా అందుబాటులో ఉంచాలని, తాత్కాలిక ప్రజా రవాణాలో ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అబూ బకర్, విజశ్రీ సయ్యద్ రాజాలి, ఎస్ఈ స్మార్ట్ సిటీ ప్రవీణ్ చంద్ర, ఈఈ జిడబ్ల్యూఎంసీ రాజయ్య,ఇరిగేషన్ డిఈఈ హర్ష వర్ధన్, జిడబ్ల్యూఎంసీ సీహెచ్ఓ హౌ రమేష్, పీఎంసీ స్మార్ట్ సిటీ టీం, నేషనల్ హై వే ఏఈ చేతన్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పాస్టర్ పెలోషిప్ అధ్యక్షుడిని సన్మానించిన రాపోలు నవీన్ కుమార్



నేరేడుచర్ల, ఆగస్ట్ 13 (తీన్మార్ న్యూస్): స్థానిక నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రం నందు మంగళవారం నిర్వహించిన పాస్టర్ ఫెలోషిప్ కమిటీలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షులుగా ఎంపికైన రెడపంగ దానియేల్ ను బిఆర్ యస్ హుజుర్నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో హుజుర్నగర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ రాపోలు ఫిలిప్, సీనియర్ పాస్టర్లు నతానియెల్, గుడిమాటి సుధాకర్, పొలాగని రాంబాబు గౌడ్, శ్యామ్, మాగంటి సురేష్, కర్రీ సతీష్ రెడ్డి,మాతంగి పిటర్, పొల్లకట్ల ధర్మయ్య, ఎలీషమ్మ నుతానంగా ఎంపికైన కార్యవర్గం ఉపాధ్యక్షులు ఆదాము, ప్రధాన కార్యదర్శి పాల్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు కమిషన్లు సరిపోక కాంగ్రెస్ పై విమర్శలు

**కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేక అక్కస్ కళ్ళలో మంటలు**

**గ్రామాన్ని మంచిగా చేసిన వారిని ప్రోత్సహించండి**



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): అభివృద్ధి సంక్షేమం ప్రాజెక్టు పేర్లతో కమిషన్లు దండుకొని నియోజకవర్గాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగన్న నారాయణరెడ్డి మహదేవన్ గౌడ్ ఘాటుగా విమర్శలు చేశారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గతంలో దేవరకద్ర అవినీతి రాజ్యం ఏలిందని, ప్రజలు విసిగిపోయి మార్పు కోసం ప్రజలకు కాంగ్రెస్ వైపు వచ్చారని ఆరోపణలు చేశారు. ఏమాత్రం సిగ్గు లేకుండా కమిషన్లు సరిపోలేదని కాంగ్రెస్ పార్టీ పై నిందలు విమర్శలు అబద్ధాలు మాట్లాడడం సరికాదని ఖబర్దార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులారా ఘాటుగా హెచ్చరించారు. గత పది సంవత్సరాలు సంక్షేమం పేరుతో స్కాములు స్కీములు చేసి తెలంగాణను అప్పుల కుప్పగా దివాలా తీసినరని మాయపు మాటలు ఇంకెన్నాళ్లు గడుపుతారని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వల్లన తెలంగాణలో పుట్టే ప్రతి బిడ్డపై లక్షలలో అప్పు మోపింద్రని కోరారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ఓరువలేక కళ్ల మంట కడుపుబ్బరం పట్టలేక పచ్చి అబద్ధాలు బిఆర్ఎస్ పార్టీ నాయకులవి. స్థానిక నాయకుడు అయిన శరత్ రెడ్డి పై అక్కసు వెళ్ళుకక్కడం సరి కాదని ఆరోపణలు చేశారు. నిజా నిజాలు ఏమిటనేది కొన్నూరు గ్రామ ప్రజలకు తెలుసు పెద్ద మనసుతో ప్రభుత్వ నిధులు మరియు సొంత పైసలతో పనులు చేసి అభివృద్ధి పనులను ప్రజలకు అంకిత చేసామని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. స్కూల్ టెండర్లు ఒక కోటి 20 లక్షల నుంచి 66 లక్షలకు తగ్గించరాని అన్నారు. ప్రభుత్వం నిధులు ఇస్తుంటే గ్రామానికి వద్దంటారా కొన్నూరు మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా గ్రామానికి 65 లక్షలు కేటాయించరు. ఈ పైసలకు తోడుగా శరత్ రెడ్డి తన వంతు సహాయం చేసి ఊరి పాఠశాలను సుందరంగా తన సొంత డబ్బులు వెచ్చించి కట్టుతాన్నని కలెక్టర్ కి తెలియజేయడంతో దానికి సంతోషించిన అధికారులు సరే అని చెప్పడం జరిగిందని కోరారు. శరత్ రెడ్డి సొంతంగా ఒక కోటి 15 లక్షలు వెచ్చించి పది అదనపు గదులు మరియు డైనింగ్ హాలు అంగన్వాడీ బిల్డింగును,అదేవిధంగా హెల్త్ సెంటర్ స్థలం ఇచ్చి ప్రభుత్వ నిధులతో పాటు తన సొంత పైసలు ఖర్చు పెట్టి వాస్తవం కాదా జిపికి అదనంగా డబ్బులు, గ్రామ ప్రజలకు సంబంధిత అధికారులకు తెలుసు నాణ్యత లోపం లేకుండా ఆధునిక హంగులతో నిర్మించారని తెలిపారు.నిజలను కళ్లకున్న ముసుగుని తీసి అభివృద్ధిని చూడండి అభివృద్ధి చేసిన వాళ్లను ప్రోత్సహించండి అంతేకానీ పనికిమాలిన మాటలు మాట్లాడి మీ విలువను తగ్గించుకోకండి అని హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి విషయంలో శరత్ రెడ్డి తరపున మేమంతా ఎక్కడికైనా వచ్చి చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము మీరు ప్రెస్ మీట్ లో విమర్శించినవి తప్పని ఒప్పుకొని శరత్ రెడ్డి గ్రామానికి చేస్తున్న అభివృద్ధిలో మీ సహాయం చేసి భాగస్వాములు కండి అంతేగాని చరిత్ర హీనులుగా మిగిలిపోకండి, మంచి చేసిన వారిని ప్రోత్సహించడం మానవ ధర్మం అంతేకానీ రాజకీయ కక్షలతో విమర్శలు ఇప్పటికైనా మానుతారని ఆశిస్తున్నామని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ రెడ్డి, తిరుపతి, రామకృష్ణ,శ్రీధర్ రెడ్డి, అభిమన్ రెడ్డి, రాఘవేంద్ర, శ్రావణం కృష్ణయ్య,అంజాద్ అలీ, కురుమూర్తి, వెంకటన్న, శివ, మన్నెంకొండ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలి**

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నాయిని**



హనుమకొండ, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): హనుమకొండ 48వ డివిజన్ పరిధిలోని హజ్రాత్ సయ్యద్ షా అఫ్జల్ బియబాని దర్గా, ఉర్సు ఉత్సవాలా సందర్భంగా దర్గా ప్రాంగణాన్ని పరిశీలించిన వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ తానాజీ వకాడే మరియు తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్, పిఠాధిపతి కూసుర్ పాషా మరియు సంబంధిత అధికారులు. ఉర్సు వేడుకల సమిపించిన సందర్భంగా ఉత్సవాల ఏర్పాట్లకు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఉత్సవాలా ఏర్పాటులో అత్యవసర నిధులను ఏర్పాటు చేసిన తక్షణమే పనులను మొదలుపెట్టాలని కోరారు. రోడ్డు మరమ్మత్తులు, సుందరికరణ, విద్యుత్తు పరమైన మరియు పరిశుభ్రత పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, హైడే క్రింద నిర్మించిన భావనలు శితిలావస్థ ఉన్న తరుణంలో వాటి మరమ్మత్తుల చేపట్టాలని అన్నారు. దాదాపు వారం రోజుల పాటు జరిగే ఉర్సు ఉత్సవంలో భక్తులకు అన్ని సౌకర్యాలు ఉండేలా ప్రభుత్వ యంత్రాగం ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సర్థజీ బేగం, మాజీ కార్పొరేటర్ అబూ బకర్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు అజిజ్ ఖాన్, పీసీసీ సభ్యులు రజాలి,మహిళా నాయకురాలు రహీమున్నిసా,డివిజన్ అధ్యక్షులు సింగారపు రవి ప్రసాద్, సీనియర్ మైనారిటీ నాయకులు అమర్, కుమార్, ఇంత్యాజ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సుడిగాలి పర్యటనతో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు



మహబూబాబాద్, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బయ్యారం మండలంలో సుడిగాలి పర్యటన చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నామాలపాడు ఏకలవ్య హైస్కూల్ (హాస్టల్) తనిఖీ చేసి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు డైనింగ్ హాల్, కిచెన్, క్లాస్ రూమ్స్, గ్రౌండ్ లను చూసి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా సౌకర్యాలు కల్పించాలని రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. గంధంపల్లి, బయ్యారం, ఇరుసులపురం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, ఆరోగ్య కేంద్రం పరిధిలో గ్రామాలలో ఏ ఎన్ ఎం, ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తెలుపుతూ మాత్రలు అందించాలని సూచించారు. ఫైలేరియా (ఏండిఏ) బోదకాలు నివారణ కార్యక్రమం విస్తృతంగా నిర్వహించాలని పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, షెడ్యూలు ప్రకారం కార్యక్రమం నిర్వహించుటకు సంబంధిత వైద్య సిబ్బందిని ఆదేశించారు.



ఆరోగ్య కేంద్రంలో నిత్యం వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది హాజరు వివరాలు, మందుల స్టాక్ వివరాలను, ఓపి, ఐపి రిజిస్టర్, తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట స్థానిక తహసిల్దార్ విజయ, ఎంపీడీవో దైవదినం, ఆర్ సి ఓ హరి సింగ్, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ సాగర్, కళావతి, రజిత, పవన్ సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.


# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



ములుగు, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): స్వతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ పి శ్రీజ, ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి, జిల్లా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని తాగేడు మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు స్టేజి ఏర్పాట్లు, ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ సూచించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం పనితీరును ముందస్తుగా పరిశీలించాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసే ప్రజలకు, అధికారులకు, ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన త్రాగునీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అలాగే ప్రభుత్వ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బంది అందరితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయం ఇన్చార్జి ఏవో రాజ్ కుమార్, ములుగు తాహసిల్దార్ విజయభాస్కర్ విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, విద్యాశాఖ అధికారి పానీ, డి డబ్ల్యూ ఓ స్వర్ణలత లేనిన,తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఇంకా "పురుషాధిక్యత"కు బలి కావల్సిందేనా"




సృష్టికి మూలం స్త్రీ పురుషులు. ఇద్దరిలో ఏ ఒక్కరు లేకున్నా సృష్టి గతి తప్పుతుంది. ప్రకృతిని పరిశీలనగా చూస్తే, ఏ ప్రాణి అయినా తమ సంతానాన్ని వృద్ధి చేసుకొనుటకు, తెచ్చుటకు ప్రయత్నం చేస్తూనే ఉంటుంది ఇది అత్యంత సహజం. ప్రకృతి ధర్మం. మనుషులంతా సమానమే నన్న భావన ఉండాలి. కానీ మనదేశంలో మనుషులందరూ సమానం కాదు కులాల వారిగా మతాల వారిగా వర్ణాల వారిగా వర్గాల వారీగా విడదీసి విడదీయబడ్డారు. ప్రకృతి పరంగా చూస్తే స్త్రీ తక్కువ కాదు. పురుషుడు ఎక్కువ కాదు. వీరు సంసారానికి రెండు చక్రాల లాంటివాళ్ళు. ఏ ఒక్క చక్రం చెడిపోయినా బండి నడవదు. అలాగే స్త్రీ పురుషుల్లో ఏ ఒక్కరు "ఈ సంసారంతో నాకేం పని, నాకు అవసరం లేదు,పట్టింపు లేదు" అని ఏ ఒక్కరు అన్నా, ఏ ఒక్కరి మనసులో ఉన్నా కూడా ఆ సంసారం సజావుగా సాగదు. నేటి ఆధునిక మహిళ అన్ని రంగాల్లో పురుషునితో సమానంగా దూసుకుపోతున్నది. పురుషుని కన్నా తక్కువేమీ కాదని నిరూపించుకుంటున్నది. చదువులో, పనిలో, నిబద్ధతలో మాటల్లో, దేనిలోనూ తగ్గడం లేదు. ఉద్యోగాలు చేస్తుంది పరిపాలనలో భాగస్వామి అవుతుంది. అటువంటి మహిళా ఇంకా పురుషుని అత్యాచారాలకు బలి కావాల్సిందేనా? ఈ పరిస్థితికి అంతం లేదా? జనాభాలో సగం కుటుంబంలో సగం, బాధ్యతలలో సగం మెరుగైన కుటుంబానికి కీలకము మహిళ. పురుషుడి మనశ్శాంతికి, సంసార బాధ్యతలు నిర్వహిస్తూ, తోడునీడగా, పిల్లలకు తల్లిగా, అన్నలకు చెల్లిగా, విశిష్టమైన సేవలందిస్తూ అంకితభావంతో ఎన్నో విధాలుగా సేవలు అందిస్తున్నది. తల్లికి మించిన వారు ఎవరూ లేరని మనం భావించాలి. ప్రతి తల్లి తన శిశువుకు మాటలు నేర్పిస్తుంది. బంధుత్వాలు నేర్పిస్తుంది. నడక నేర్పుతుంది తన బిడ్డ తనంత తానుగా తినడం, నడవడం, మాట్లాడటం నేర్చుకునే వరకు కూడా దగ్గరుండి అన్నీ నేర్పిస్తుంది. ఎన్నో సేవలు చేస్తుంది. తల్లి చేసిన సేవలు ఎవరు చేయరు. తల్లి ప్రేమ అలాంటిది.

## మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు

కుటుంబ వ్యవస్థలో కీలకమైన వ్యక్తిగా ఉన్నటువంటి స్త్రీ పట్ల అమానుషంగా దౌర్జన్యంగా అత్యాచారాలు చేయడం పరిపాటి అయింది. ఈ ప్రాంతము, ఆ ప్రాంతమని లేదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడో ఒకచోట ప్రతినిత్యం చిన్నపిల్లలని చూడకుండా, వృద్ధులని చూడకుండా, ఒంటరిగా స్త్రీ కనపడితే చాలు మృగాల్లాగా వెంటపడి అత్యాచారం చేసి చంపేస్తున్నారు. స్త్రీకి ఎక్కడా రక్షణ లేదు. ఇంట్లో రక్షణ లేదు. ఆఫీసులో రక్షణ లేదు. రోడ్డుపై రక్షణ లేదు. పాఠశాలల్లో రక్షణ లేదు. కళాశాలల్లోరక్షణ లేదు. హాస్టల్లలో రక్షణ లేదు.దిన దిన గండంగా బ్రతుకు వెళ్లదీస్తున్నదంటే అతిశయోక్తి కాదు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా ఇంకా స్త్రీకి స్వాతంత్ర్యం రాలేదు. స్త్రీ బిక్కుబిక్కుమంటూ అత్యంత దీనావస్థలో బతుకు వెళ్లదీస్తున్నది. పసిపిల్లలపై, మహిళలపై అత్యంత దారుణంగా హింసాత్మక లైంగిక దాడులు, హత్యలు, సజీవ దహనాలు ప్రతినిత్యం జరుగుతున్నాయి. యువత మెదళ్ళలో విషాన్ని నింపుతూ, మహిళలపై హింసను, అత్యాచారాలను, దౌర్జన్యాన్ని ప్రేరేపిస్తున్న మద్యం, మత్తు పదార్థాలు, డ్రగ్స్, పోర్న్ సైట్లను అరికట్టాలి. ఆడపిల్లలపై, మహిళలపై దాడులు, హత్యలు రోజురోజుకీ తీవ్రస్థాయిలో పెచ్చరిల్లుతున్నాయో నేటి కాలంలో వెలుగు చూస్తున్న సంఘటనలు తెలియజేస్తున్నాయి. వయసుతో నిమిత్తం లేదు, అందంతో పనిలేదు. మహిళ కనబడితే చాలు చిన్నపిల్లలయినా ముసలి వాళ్ళయినా పురుషులు అత్యాచారానికి వెనుకాడడం లేదు. మైనార్టీ కూడా తీరని 12 సంవత్సరాల వయసులో ఉన్న ముగ్గురు మగపిల్లలు నంద్యాల జిల్లాలో ఆడుకోవడానికి వెళ్లిన 8 ఏళ్ల పాపను, సామూహికంగా అత్యాచారం చేసి, చంపి, కాలువలో పడేసారు. ఇంకా దారుణమైన, అమానుషమైన విషయం, ఊహకు కూడా అందునటువంటి విషయం ఏమిటంటే విజయ నగరం జిల్లాలో ఉయ్యాలలో నిద్రపోతున్న నాలుగు నెలల పసిబిడ్డపై అత్యాచారం జరిగింది. మంచి వాళ్ళు, అంధులు, మూగవారు, చెవిటి వారు అనే భేదం లేకుండా చిన్నపిల్లలపై అత్యాచారాలు చేస్తున్నారు. హైదరాబాదులోని మలక్ పేట ప్రభుత్వ అంధుల పాఠశాలలో చదువుకుంటున్న 8 ఏళ్ల బాలికపై అక్కడ బాత్రూంలు శుభ్రంచేసే యువకుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. అనకాపల్లి జిల్లాలో 13 ఏళ్ల బాలికను ప్రేమ పేరిట వెంటబడి కొడవలితో నరికి చంపేసిన ఘటన జరిగింది. తిరుపతిలో చాక్లెట్లు ఇస్తానని చెప్పి ఎనిమిదేళ్ల బాలికను అత్యాచారం చేసి, హత్య చేసిన ఘటనను పత్రికలు రాశాయి. ఇలా నిత్యం ఆడపిల్లలపై జరుగుతున్న హింసాత్మక దాడులకు అంతేలేకుండా పోతున్నది. జరుగుతున్న ఈ ఘోరాలు తల్లిదండ్రుల్లో తీవ్ర భయాందోళనలను రేకెత్తిస్తున్నాయి. ఏ నిమిషంలో ఏమి జరుగుతుందో ఏ ఆడపిల్ల ఎక్కడ అత్యాచారానికి గురవుతుందో, ఏ ఆడపిల్ల ఎక్కడ సజీవ దహనానికి బలవుతుందో తెలియక తల్లిదండ్రులు క్షణం ఒక యుగంగా గడుపుతున్నారు. నేటి డ్రగ్స్ సంస్కృతి యువత మెదళ్లను విషతుల్యం చేసి ఆడపిల్లల మాన ప్రాణాలను బలిగొంటున్నది ఎవరు? ఈ తప్పులకు శిక్షలు లేవా దిశ, నిర్భయ లాంటి చట్టాలు ఎన్ని చేసినా ఏమాత్రం భయం లేకుండా నిత్యం జరుగుతున్నాయంటేచట్టాలకు కూడా భయపడని పరిస్థితి వచ్చింది. కొన్ని సంఘటనలలో ఆడపిల్లలపై అత్యాచారాలు చేసి తప్పించుకోలేకపోతున్నారు. న్యాయస్థానాలు చట్టపరమైన శిక్షలు వేస్తూనే ఉన్నాయి.అయినా సమాజంలో భయాందోళనలు లేకుండా పోయాయి. వివిధ రూపాల్లో సమాజంలో వెల్లువెత్తుతున్న పతన సాంస్కృతిక విలువలు, నేర సంస్కృతి, సమాజంలో వ్యవస్థీకృతమై వున్న పురుషాధిక్య భావజాలం స్త్రీలపై హింసను పెంచుతున్నాయి. సమస్త మానవ సంబంధాల్ని, మానవీయ విలువల్ని విధ్వంసం చేస్తున్నాయి. పెట్టుబడిదారీ కార్పొరేట్ దోపిడీ శక్తులు తమ సూపర్ లాభాల కోసం స్త్రీల శరీరాన్ని వ్యాపార సరుకుగా మార్చేశాయి. సినిమాలు, టీవీలలో వచ్చే సీరియల్స్, జబర్దస్త్ వంటి వివిధ కార్యక్రమాలు స్త్రీలను నీచంగా, హీనంగా, సెక్స్ సింబల్గా చూపిస్తూ పురుషాధిక్య భావజాలాన్ని స్థిరీకరిస్తూ, బలోపేతం చేస్తున్నాయి. ఇక సినిమాలలో తాగడం అన్నది ఒక హెరీదాగా, బూతు, ద్వంద్వార్థాలు, హింసలే వినోదంగా, అదే హీరోయిజంగా, స్మగ్లర్ల, దొంగల, రౌడీల ఇతివృత్తాలతో తీసిన సినిమాలకు "ఉత్తమ సినిమాలు"గా ప్రకటించడం. అటువంటి హీరోలను ఆదర్శంగా చూపిస్తూ మహిళల మాన మర్యాదలను బజారుకీడుస్తూ, అశ్లీల పదాలు, గుడ్డ పీలికల డ్రస్సులు వాటిని రోడ్ల పక్కన ప్రదర్శించడం లాంటి దుర్మార్గమైన భావజాలాన్ని, విష సంస్కృతిని పెంచిపోషిస్తున్నారు. సామాజిక వికాసానికి, అభివృద్ధికి దోహదపడాల్సిన టెక్నాలజీ ద్వారా సామాజిక విధ్వంసాన్ని సృష్టిస్తున్నారు. ప్రపంచంలో ఏ మూల ఏ నేరం, ఏ అరాచకం జరిగినా క్షణాల్లో ప్రపంచానికంతా దాన్ని అరచేతిలో చూపించగలగడమే ప్రపంచీకరణ గొప్పతనంగా భావిస్తున్నారు. కుటుంబంలో ప్రతీ మనిషి నుంచి ఇంటర్నెట్ చార్జీల ద్వారా లక్షల కోట్ల రూపాయల లాభాలార్జిస్తున్నారు. పిల్లలను, యువతను స్మార్ట్ ఫోన్లలో పోర్న్ వీడియో లకు, అసభ్యకర, హింసాత్మక – దృశ్యాలకు, గేమ్స్కి బానిసల్ని చేస్తున్నారు. వారి మెదళ్లను – వికృతం చేసి, నేరపూరిత ఆలోచనల వైపు రెచ్చగొడుతు న్నారు. ఆ చేసిన నేరాలను ఇంటర్నెట్లో చూసి నేర్చుకున్నామని వారు చెబుతున్నారంటే, వాటి తీవ్రత ఏ స్థాయిలో వుందో అర్థమవుతుంది. యువతను, విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని విచ్చలవిడిగా సాగుతున్న డ్రగ్స్, మత్తు పదార్థాల వ్యాపారం, మద్యం దోపిడీ విధానాలు, వినోదం పేరిట నగరాలలో వెర్రితలలు వేస్తున్న పబ్ కల్చర్, – ఇవన్నీ సమాజంలో నేర సంస్కృతిని, యువతలో నేర స్వభావాన్ని పెంచి పోషిస్తున్నాయి. అయినప్పటికీ పాలకులు మాత్రం "నిమ్మకు నీరెత్తినట్లుగా" వీటిని అరికట్టడానికి శాశ్వతమైన చర్యలు తీసుకోవడం లేదు. మహిళల అభివృద్ధి, సమాజ సంక్షేమమే తమ ధ్యేయంగా ప్రకటించుకుని అధికారంలోకి వస్తున్న పాలకులందరూ మహిళలపై, ఆడపిల్లలపై నిరంతరాయంగా జరుగుతున్న దౌర్జన్యాలను, సజీవ దహనాలను, అత్యాచారాలను, హింసాత్మక లైంగిక దాడులను అరికట్టలేక పోవడానికి వారి అసమర్థత అనుకుందామా? వారికి ఏమీ పట్టనట్లుగా ఉన్నారని అనుకుందామా? వారు కావాలని నిర్లక్ష్యం చేస్తున్నారా? కార్పొరేట్ శక్తులకు అమ్ముడుపోయారా? అనే అనుమానం కలుగుతున్నది. కొన్ని తీవ్రమైన సంఘటనలు జరిగి సమాజం ముందుకు వచ్చినప్పుడు పాలకులు, ప్రజల యందు ఎంతో ప్రేమ ఉన్నట్లుగా హడావుడి చేస్తూ సామాన్య ప్రజలలాగే తమ బాధను వ్యక్తంచేస్తూ, మీడియా ముందుకు వచ్చి కంటి తుడుపు మాటలు మాట్లాడితే సరిపోతుందా? నేరం జరిగిన తర్వాత కాదు. నేరాలను అరికట్టడానికి ముందస్తు చర్యలు ఏవి? ప్రజల నుంచి తీవ్రమైన నిరసన, వెల్లువెత్తినప్పుడు మాత్రమే బాధితులకు న్యాయం చేస్తామని, బాధితులను ఆదుకుంటామని ఉద్యోగాలు ఇస్తామని పరిహారం చెల్లిస్తామని నేరస్తుల్ని కఠినంగా శిక్షిస్తామని, చెబుతున్నారు. కానీ చాలా నేరాల్లో బాధితుల పట్ల అత్యంత దారుణమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ, వారిని పట్టించుకోకుండా అవమానాలకు, హింసలకు గురి చేస్తున్న సందర్భాలే ఎక్కువ. డబ్బు, పదవి, పలుకుబడి, సమాజంలో గౌరవము ఉన్నవారు నేరాలు చేసినప్పుడు వారిని ప్రభుత్వంలోని అన్ని వ్యవస్థలు రక్షిస్తున్నాయి అనేది కాదనలేని సత్యం. నేరస్తులను చంపితే వారికి శిక్షలు వేస్తే నేరాలు అదుపు చేయుటకై చట్టాలు చేస్తే భయపడతారని అనుకుంటున్నారు. కానీ సమస్యమూలాల గురించి ఆలోచించనీయకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ నేరాలు మరింతగా చేయడానికి ప్రోత్సాహం ఇచ్చినట్లు అవుతుంది



## మిత్రులారా..!

ఏ రాజకీయ పార్టీ అధికారంలో వున్నా కూడా మహిళలని, పిల్లల్ని రక్షించలేని పరిస్థితి వుంది. నేడున్న దుర్లక్షణ, వాతావరణంలో కుటుంబాలన్నీ కూడా తమ పిల్లలు, మహిళలు ఏమైపోతారనే భయాందోళనలోనే వున్నారు. ఈ విష సంస్కృతీ ప్రభావాలకు యువతీ యువకులు బలవుతున్నారు. కుటుంబాలన్నీ విధ్వంసమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ఎదురయ్యే రకరకాల సమస్యలు వ్యక్తిగత స్థాయిలో, కుటుంబ స్థాయిలో మాత్రమే పరిష్కరించుకునేవి కాదు. అందుకే ఈ సమస్యలకు గల వ్యవస్థీకృత సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక కారణాల్ని అర్థం చేసుకొని సంఘటితంగా ఉద్యమించాలి. జనగణమన పాడి దేశాన్ని గౌరవించండి అనే నినాదంతో ఒక టీవీ ఛానల్ ప్రతిరోజు ప్రచారం చేస్తున్నది. కేవలం జాతీయ గీతం పాడినంత మాత్రాన దేశభక్తి అవుతుందా?దేశభక్తి పేరుతో వూగిపోతేనే సరిపోదని, దేశంలో జరిగే దారుణాలకు గల కారణాలు తెలుసుకుని, వాటిని ఆపడమే దేశభక్తి అని ప్రజలంతా తెలుసుకునేలా కార్యక్రమాలు నిర్వహించాలి. అప్పుడు మాత్రమే ఆడపిల్లలపై, మహిళలపై రోజురోజుకూ తీవ్రమవుతున్న హింసాత్మక లైంగిక దాడులను అడ్డుకుంటే. స్వేచ్ఛగా, సంతోషంగా, ఆత్మ గౌరవంతో బ్రతికే సామాజిక, పరిస్థితులు, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడతాయి. యువత ముఖ్యంగా ఈ పరిస్థితులను అర్థం చేసుకొని తమ సామాజిక బాధ్యతను గుర్తించి లోపాలను సరి చేస్తే సమాజం సుఖశాంతులతో శాంతిభద్రతల తో ఉండగలదు.



అడియాల శంకర్
తెలంగాణ హేతువాద సంఘం
అధ్యక్షులు

# చెల్పూరి రాజకుమార్ దంపతుల ఆధ్వర్యంలో గట్టమ్మకి తొలి బోనం



ములుగు, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): మంగళవారం ములుగు జిల్లా కుమ్మరి సంఘము మరియు జిల్లా అధ్యక్షులు చెల్పూరి రాజకుమార్ మరియు వారి సతీమణి లక్ష్మి ఆధ్వర్యంలో గట్టమ్మ తల్లికి (అమ్మవారికి ) తొలి బోనం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి విజేందర్, జిల్లాకోశాధికారి కొత్తపల్లి బాబురావు, మహిళా అధ్యక్షురాలు వేములపెల్లి మల్లక్క, మల్లయ్య మరియు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు



ములుగు, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): ములుగు మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన పెండేలా రవి గత కొద్ది రోజులుగా డెంగ్యూ జ్వరంతో ఇబ్బంది పడుతూ మంగళవారం మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరుమర్శించారు పెండేల రవి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ ప్రదీప్‌రావు,మోహన్,గడ్డమిది భాస్కర్ చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో మెలగాలి

### తిరుమల తిరుపతి శ్రీనివాసుడిని దర్శించుకున్న: ఎమ్మెల్యే



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): వనపర్తి నియోజకవర్గ ప్రజలందరూ కలకాలం సుఖశాంతులతో మెలగాలని, ఆయురారోగ్య అష్టఐశ్వర్యాలతో కళకళలాడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆ తిరుమల తిరుపతి శ్రీనివాసుని వేడుకున్నారు. మంగళవారం ఆయన తన సతీమణి శారదా రెడ్డి కుమారుడు నవనీత్ రెడ్డిలతో కలిసి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాతల, అణగారిన వర్గాల, బీద ప్రజల, మహిళల, విద్యార్థుల శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలన్నా లక్ష్యంతోనే ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# శిథిలావస్థలో వరంగల్ ఐటిఐ కళాశాల భవనం

### వేలాది మందికి ఉపాధినిచ్చిన కళాశాల వసతులేమితో దర్భణం

### వెంటనే కళాశాలకు నూతన భవన నిర్మాణం చేపట్టాలి:డిఎస్ఎ




హన్మకొండ, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): శిథిలావస్థలో ఉన్న వరంగల్ ఐటిఐ కళాశాలకు నూతన భవన నిర్మాణాన్ని వెంటనే నిర్మించాలని డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ శ్రవణ్ అన్నారు. మంగళవారం డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోవరంగల్ ఐటిఐ కళాశాలనుసందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ వేలాదిమంది విద్యార్థులకు ఉపాధిని కల్పించిన వరంగల్ ఐటిఐ కళాశాల భవనాలు నేడు శిథిలావస్థకు చేరుకున్నాయని, కళాశాల భవంతి పూర్తిగా పెచ్చులుడిపాడుతూ ఏ క్షణాన ఏమి జరుగుతుందో అనే ఆందోళనలో విద్యార్థులు, అధ్యాపకులు క్షణం క్షణం భయాందోళనల మధ్య తరగతులకు హాజరవుతున్నారని, కళాశాల పరిసరాలు పూర్తిగా చిట్టడవిని తలపిస్తూ క్రిమి కీటకాలకు నిలయంగా మారిందన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతమున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా నీరు గారిచే ప్రయత్నం చేస్తూ విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను పెంచి పోషిస్తూన్నాయని, అందులో భాగంగానే ప్రభుత్వ ఆధీనంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే స్కిల్ యూనివర్సిటీనీ ప్రభుత్వ ప్రవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటుచేస్తు, విద్యార్థులను కార్పొరేట్, పెట్టుబడి దారి సంస్థలకు బానిసలుగా చేస్తూ విద్యార్థులను శ్రమ దోపిడీకి గురిచేస్తూ కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వం ఊడిగం చేసేందుకే ఈ స్కిల్ యూనివర్సిటీ అని, దానికి బదులుగా ఇప్పుడు ప్రభుత్వ అధీనంలో ఉన్న ఐటిఐ, డిప్లమా, ఇంజనీరింగ్ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులను ప్రవేశపెట్టి ప్రభుత్వాలే ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేసి అందులో విద్యార్థులకు ఉపాది అవకాశాలు కల్పించాలనీ వారు ఈ సందర్భంగా డిమాండ్ చేసారు. అలాగే ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కన్వీనర్ శివ మాట్లాడుతూ విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న అధ్యాపక అధ్యాపక అధ్యాపకేతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కళాశాలలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణినీ మార్చుకోనీ వెంటనే నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను కాపాడుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్రియన్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు చరణ్, నాగరాజు, నరేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ మాట్లాడుతూ.. హీటర్ సంకలో పెట్టుకొని..

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన రాత్రి ఖమ్మం నగరంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ఖమ్మం నగరం ప్రకారం నగరంలోని కాల్వవద్ద హనుమాన్ గుడి సమీపంలో నివసించే దోనేపూడి మహేష్ బాబు (40) కొబ్బరికాయల వ్యాపారం చేస్తుంటాడు. తన పెంపుడు కుక్కకు స్నానం చేయించాలని నీటిని వేడిచేసేందుకు హీటర్ను పెట్టి ఫోన్ రావటంతో ఫోన్ మాట్లాడుతూ హీటర్ను నీటిలో బదులు సంకలో పెట్టకున్నాడు. దీంతో తీవ్ర విద్యుత్ ఘాతానికి గురై అతను అక్కడే పడిపోయాడు.గమనించిన తన కుమార్తె కేకలు వేయటంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు స్విచాఫ్చేసి మహేష్ బాబును ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించిఅప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించటంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీలో భద్రపరిచారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ ఘటనపై కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు తీటౌన్ పోలీసులు తెలిపారు.

# కూలిన మట్టి మిద్దె తృటిలో తప్పిన ప్రమాదం



పెబ్బేరు, ఆగస్టు 13 (తీన్మార్ న్యూస్): ఇటీవల కురిసిన వర్షాలకు ఇంటి పైకప్పు మెత్తబడి కూలిన సంఘటన పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మద్దెరి శారదమ్మ ఇల్లు మట్టిమిద్దె కావడంతో వర్షాలకు మెత్తబడి అకస్మాత్తుగా మంగళవారం రోజు ఉదయం కూలిపోవడం జరిగింది. కూలిపోయే క్షణానికి ముందు శారదమ్మ ఇంటి బయటకు రావడంతో ప్రమాదం తప్పింది. భర్త చనిపోవడంతో తను కొడుకుతో జీవనం కొనసాగిస్తుంది. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం మరియు ఇల్లు కేటాయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎమ్మార్వో కార్యాలయం ముందు అఖిల పక్షం ధర్నా

యాదాద్రి: యాదాద్రి భువనగిరి జిల్లా డబల్ బెడ్ రూములు అర్హులైన వారందరికీ కేటాయించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ కేటాయించిన డబల్ బెడ్ రూములు444 అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తిచేసి ఇండ్ల నిర్మాణం చేసి లబ్దదారులందరికీ ఇండ్లను కేటాయించాలని లబ్దదారులు కోరుతున్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం అసంపూర్తిగా ఏర్పాటుచేసి 10 సంవత్సరాల అవుతున్నా, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు అవుతున్న అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులందరికీ ఇండ్లను కేటాయించాలని కోరుతున్నారు .లేనిపక్షంలో మండల స్థాయి నుండి రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేపడతామని సిపిఐ నాయకురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు.

# నామినేటెడ్ పదవుల కోసం ..చివరి స్థాయి ప్రయత్నాలు

నల్గొండ: పదేళ్ళ తర్వాత కాంగ్రెస్ అధికారాంలోకి వచ్చింది. దాంతో కాంగ్రెస్ నేతలంతా తెగ ఖుషీ అవుతున్నారు. కష్టకాలంలో పార్టీతోనే ఉండి కష్టపడిన నేతలు పార్టీ పదవులతోపాటు, నామినేటెడ్ పదవులపై అశలు పెట్టుకున్నారు. మొదటి విడతలో 37 పోస్టులు భర్తీ అయ్యాయి. ఇక రెండో విడత కార్పొరేషన్ పదవుల పంపకానికి రంగం సిద్ధమైంది. ఈసారి కీలకమైన కార్పొరేషన్ పదవుల భర్తీతో పాటు.. ప్రభుత్వం కొత్తగా రైతు, విద్య కమిషన్లు ఏర్పాటు చేయనుంది. వాటితో పాటు బిసీ కమిషన్ భర్తీకి ఇప్పటికే కసరత్తు మొదలైంది. ఆ క్రమంలో ఆశావహులు ఎవరి స్థాయిలో వారు లాబీయింగ్ మొదలుపెట్టారు. రాష్ట్ర సర్కార్ ఇప్పటికే పలువురు కాంగ్రెస్ నేతలకు నామినేటెడ్ పదవులు కట్టబెట్టింది. మొదటి విడత కింద 37 కార్పొరేషన్‌లకు ఛైర్మన్‌లను నియమించింది. అందులో భాగంగా మహిళా, ఫైనాన్స్ కమిషన్‌లకు ఛైర్మన్లను, మెంబర్లను కూడా వేసింది. ఇక జిల్లా స్థాయిలో మార్కెట్ కమిటీలను ఇతర పదవులను పార్టీ నేతలకు కట్టబెట్టింది. రెండో విడత కింద మరికొన్ని పదవులను హస్తం పార్టీ నేతలకు వరించనున్నాయి. రెండో విడత కింద భర్తీ చేసే పదవులపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కసరత్తు కూడా పూర్తి చేసినట్లు గాంధీ భవన్ లో జోరుగా చర్చ జరుగుతోంది. మొదటి విడతలో చోటు దక్కని సామాజిక వర్గాలకు, నేతలకు ఈసారి బెర్త్ పక్కా అనే టాక్ పార్టీలో బలంగా వినిపిస్తుంది. ఈసారి చాలా కీలకమైన కార్పొరేషన్ పదవులు భర్తీ కానున్నట్లు పార్టీ నేతలు అంటున్నారు. అందులో ఆర్టీసీ కార్పొరేషన్, సివిల్ సప్లై కార్పొరేషన్, మూసీ కార్పొరేషన్, హెచ్ఎండిఏ, రెడ్కో, మెడికల్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్, హాకా, రైతు కమిషన్, విద్యా కమిషన్, స్టేట్ కౌన్సిల్ ఛైర్మన్, యాదవ, కూర్మ కార్పొరేషన్, చేనేత కార్పొరేషన్, షిప్ అండ్ గోట్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సెట్విన్ ఛైర్మన్, స్కిల్ డేవలప్‌మెంట్ కార్పొరేషన్‌లతో పాటు మరికొన్ని పదవులు భర్తీ అవుతాయంటున్నారు. రెండో విడతలో భర్తీ చేసే నామినేటెడ్ పదవులను దక్కించుకోడానికి ఇప్పటికే వందలాది మంది నేతలు పార్టీ ముఖ్యనేతల దగ్గర లాబీయింగ్ చేసుకుంటున్నారు. ఐతే ఇప్పటికే సీఎం కసరత్తు చేసిన జాబితాలో రైతు కమిషన్ ఛైర్మన్ గా సీనియర్ నేత, జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, విద్య కమిషన్ ఛైర్మన్ గా రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి పేర్లు దాదాపు ఖరారైనట్లు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇక ఈ రెండు కమిషన్‌లలో చెరో నలుగురు చొప్పున 8 మందిని మెంబర్లుగా నియమించనున్నారంట. ఇప్పటికే వారి పేర్లు కూడా ఖరారయ్యాయని సీఎం విదేశీ పర్యటనకు ముగిసిన తర్వాత ప్రకటిస్తారంటున్నారు. ఇక ప్రస్తుతం వున్న బీసీ కమిషన్ ఛైర్మన్, సభ్యుల పదవీకాలం వచ్చే నెలతో ముగియనుంది. ఐతే వారిని కొనసాగించకుండా కొత్త వారికి అవకాశం ఇస్తారంటున్నారు. అందులో భాగంగానే బీసీ కమిషన్ ఛైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నేత నిరంజన్ పేరు పరిశీలిస్తున్నారంట. మరో ముగ్గురిని సభ్యులుగా నియమించనున్నారు. అలాగే సమాచార హక్కు చట్టం, హ్యూమన్ రైట్ కమిషన్ లను కూడా భర్తీ చేయాలనీ చూస్తుంది సర్కార్. ఇప్పటికే ఈ రెండిటికి దరఖాస్తులను కూడా స్వీకరించింది. ఈనెలలోనే వీటిని భర్తీ చేస్తానంటున్నారు. రెండో విడతలో కార్పొరేషన్ పదవులతో పాటు వివిధ కమిషన్ లకు ఛైర్మన్ లను మెంబర్లను వేయడానికి సర్కార్ ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తుంది. ఐతే ఈ సారి భర్తీ చేసే పదవులకు పార్టీ నేతలతోపాటు పార్టీ మారి కాంగ్రెస్ లో జయిన్ అయిన ఎమ్మెల్యేలు, పార్టీ సినియర్ నేతలు, రిటైర్డ్ ఉద్యోగులు, జర్నలిస్ట్ లు పోటీ పడ్తున్నారు. రెండో జాబితాలోఎంతమందికి ఛాన్స్ ఉంటుందోనని అందరు ఆసక్తిగా చూస్తున్నారు. ఏదేమైనా సిఎం విదేశి పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు రాగానే రెండో జాబితా పక్కా అంటున్నారు సీనియర్ నేతలు

# డ్రగ్స్ మత్తులో జోగుతున్న యువత

హైదరాబాద్: రాష్ట్రంలో మాదక ద్రవ్యాలను కట్టడి చేసేందుకు పోలీసులు ఎంత నిఘా పెట్టి.. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, ఏదో ఓ చోట ఇంకా వాటి మాట వినిపిస్తూనే ఉంది. కొంతమంది అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని చెడు వ్యసనాలకు వినియోగిస్తున్నారు. డార్క్వెబ్ ద్వారా డ్రగ్స్ను ఆర్డర్ చేసి డెలివరీ తీసుకుంటున్న ఖమ్మం జిల్లాకు చెందిన ఓ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ ను రెడ్ హ్యాండెడ్ గా తెలంగాణ పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అతని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఖమ్మంలో డ్రగ్స్ ఆనవాళ్లు కలకలం రేపుతున్నాయి. ఎన్నడూ లేని విధంగా మొట్ట మొదటి సారిగా ఖమ్మంలో హెరాయిన్ పట్టుబడింది. ఓ టెకీ అసోం నుంచి దీన్ని స్పీడ్ పోస్ట్ లో తెప్పించుకోవడం గుబులు రేపుతోంది. అయితే అతను ఒక సాఫ్ట్ వేర్ ఇంజినీర్ కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. హెరాయిన్ కు అలవాటు పడిన ఆ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ తరచుగా డ్రగ్స్ తెప్పించునేవాడన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఖమ్మం నగరం రోటరీ నగర్ రెండో లైన్ లో నివాసం ఉంటున్న ఆ టెకీ తాజాగా అసోం నుంచి స్పీడ్ పోస్ట్ లో తెప్పించుకున్న హెరాయిన్ పోలీసులకు దొరికింది. ఖమ్మం టూ టౌన్ పోలీసులు ఆ ఉద్యోగిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కాగా డ్రగ్స్ కు బానిసగా మారిన ఆ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ నిత్యం వాటితోనే సహ జీవనం చేసేవాడని స్పష్టంగా తెలుస్తోంది. అసోం నుంచి ఖమ్మం నగరానికి డ్రగ్స్ డెలివరీ అవుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు డార్క్ వెబ్ ఆపరేషన్ ద్వారా స్పీడ్ పోస్ట్ లో వచ్చిన హెరాయిన్ ను రెడ్ హ్యాండెడ్ గా స్వాధీనం చేసుకున్నారు. డార్క్ వెబ్ ద్వారా డ్రగ్స్ కోసం ఆర్డర్ చేస్తున్నాడనే సందేహం కలిగి అతడి కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. జులై 31న డార్క్ వెబ్ ద్వారా రాష్ట్రానికి డ్రగ్స్ వస్తున్నట్లు పక్కా సమాచారంతో అతనిపై దృష్టిపెట్టారు. అసోం నుంచి స్పీడ్ పోస్టులో ఖమ్మం జిల్లాకు మాదక ద్రవ్యాలు వస్తున్నట్లుగా సమాచారం తెలుసుకున్నారు. ఈ నెల 8వ తేదీన డ్రగ్స్ డెలివరీ చేస్తున్న క్రమంలో టీజీ న్యాబ్, ఖమ్మం పోలీసులు సంయుక్తంగా ఆకస్మిక దాడి చేసి మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. న్యూస్ పేపర్లో డ్రగ్స్ చుట్టి ప్లాస్టర్ అంటించి డెలివరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. డ్రగ్స్ కొనుగోలు చేసిన సమయంలో క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు జరిపినట్లు టీజీ న్యాబ్ పోలీసులు గుర్తించారు. అనంతరం అతడిని అరెస్ట్ చేసి, తన తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రధానంగా యువతే లక్ష్యంగా డ్రగ్స్ వ్యాపారులు అంచెలంచెలుగా తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. డ్రగ్స్ విషయానికి వస్తే ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మీదుగా పెద్ద ఎత్తున గంజాయి తరలింపు సర్వసాధారణంగా మారింది. ఛత్తీస్‌గఢ్ తో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి జిల్లా మీదుగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్న సందర్భాలు అనేకం. ఏకంగా ఆర్టీసీ బస్సులో ఇద్దరు మహిళలు చాక్లెట్ల రూపంలో గంజాయి తీసుకెళు తుండగా పట్టుబడ్డారు. అయితే జిల్లాలో కొంత మంది యువత మద్యపానం, ధూమపానంతో పాటు గంజాయి, హెరాయిన్ వంటి డ్రగ్స్‌కు బానిసలైనట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఇంజినీరింగ్ , మెడికల్ కాలేజీల విద్యార్థులు, మరికొందరు సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు ఈ వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారనే ప్రచారం సాగుతోంది. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించింది. పోలీసులకు పగ్గాలు అప్పగించి డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టింది. అయినా కూడా ఎక్కడో ఒక చోట డ్రగ్స్ జాడలు బయటకు వస్తుండటం విస్మయం కలిగిస్తోంది

# మహిళలపై కామెంట్స్ చేస్తే తాట తీస్తాం

## వేణుస్వామిపై ఫిర్యాదులు

హైదరాబాద్: మహిళలను కించ పరిచి అదే కామెడీ, డార్క్ కామెడీ అంటూ కంటెంట్ క్రియేట్ చేసే వారికి, ఇన్ ఫ్లుయన్సర్లకు తెలంగాణ మహిళా కమిషన్ స్పష్టమైన సూచనలతో హెచ్చరికలు జారీ చేసింది. ప్రాథమిక హక్కుల్లో వాక్ స్వాతంత్ర్యం ఉంది కానీ.. దానికి కొన్ని పరిమితుల్ని రాజ్యాంగంలో పెట్టిందని తెలంగాణ మహిళా కమిషన్ స్పష్టం చేసింది. ఇటీవలి కాలంలో చాలా మంది కంటెంట్ క్రియేటర్లు హద్దులు దాటిపోతున్నారని గుర్తు చేసింది. తండ్రీ, బిడ్డల విషయంలో ఇటీవల కొంత మంది చేసిన తరహా వీడియోలు ఏ మాత్రం క్షమించేవి కావని అందుకే.. . కంటెంట్ క్రియేటర్లకు.. ఇన్ ఫ్లుయన్సర్లకు.. నిబంధనలు జారీ చేస్తున్నామని తెలిపారు.

పబ్లిక్ ఆర్డర్, కనీస హుందాతనం, నైతికత అనేవి మొదటగా కంటెంట్ క్రియేటర్లు, ఇన్ ఫ్లుయన్సర్లుగా మొదటగా చూసుకోవాల్సిన అంశం. ముఖ్యంగా మహిళాలకు సంబంధించిన ఎలాంటి చట్టాలను ఉల్లంఘించేలా కంటెంట్ ఉండకూడదు. ఒక వేళ అలా ఉంటే మహిళా కమిషన్‌కు చర్యలు తీసుకునే అధికారం ఉంటుంది. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని దృష్టిలో ఉంచుకోవాలని.. వాక్ స్వాతంత్ర్యం ఉన్నా.. దానికి ఉన్న పరిమితుల్ని గుర్తించాలన్నారు. ఏ మాధ్యమంలో కంటెంట్ క్రియేట్ చేసినా అది చట్టాలకు అనుగుణంగానే ఉండాలన్నారు. హింసను ప్రేరేపిచేలా ఉంటే ఊరుకునే ప్రసక్తే ఉండదని మహిళా కమిషన్ స్పష్టం చేసింది. తప్పుడు ప్రచారాలు చేయడం.. ఫేస్ న్యూస్ స్ప్రెడ్ చేయడాన్ని అత్యంత తీవ్రంగా మహిళా కమిషన్ తీసుకుంటుంది. మహిళలపై లైంగిక దాడులకు ప్రేరేపించేలా ఉంటే .. వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని .. ఇన్ఫ్లుయన్సర్లు..సరైన కారణం కోసం మాత్రం ఇన్ ఫ్లుయన్స్ చేయాలి కానీ.. ఇతరలను కించ పర్చడానికి కాదని స్పష్టం చేశారు. కామెడీ, డార్క్ కామెడీ ఏదైనా ఇతరులను కించ పరిచేలా ఉండకూడదన్నారు. మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ఈ ఉత్తర్వులు చేశారు. సోషల్ మీడియాలో మహిళ జర్నలిస్టుల పై వస్తున్న ట్రోలింగ్స్ , వేణు స్వామి వ్యవహారం పై మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరేళ్ళ శారదను కలిసి పిర్యాదు చేశారు మహిళా జర్నలిస్టులు. ముఖ్యంగా సెలబ్రీటీల జాతకాలు చెబుతూ.. రచ్చ చేస్తున్న వేణు స్వామి వ్యవహారం పై మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరేళ్ళ శారదను కలిసి పిర్యాదు చేశారు. ఈ కారణంగా ఈ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రజావాణి సమస్యలను అధిక ప్రాధాన్యత తో పరిష్కరించాలి

జగిత్యాల: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు, సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను, (లోకల్ బాడీస్) గౌతమ్ రెడ్డి తో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 91 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు



తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల,కోరుట్ల, ఆర్డీవోలు, మధు సుధన్, ఆనంద్ కుమార్,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, డిపివో రఘు వరుణ్, సిపిఓ,వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చైనా ఆలోచనలను రాహుల్ గాంధీ అమలు చేస్తున్నరు

**అందుకే బంగ్లాదేశ్ ఘటనపై నోరు విప్పడం లేదు**

**మువ్వెన్నెల జెండా మనందరి ఆత్మగౌరవ ప్రతీక**

**నెహ్రూ కుటుంబం కోసం కుల, మత, ప్రాంతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టిన కాంగ్రెస్**

**అంబేద్కర్ ఆలోచనలను రూపుమాపేందుకు కాంగ్రెస్ కుట్ర**

**నెహ్రూ అరాచకాలవల్లే విభజన గాయాలు వెంటాడుతున్నాయి**

**స్వతంత్ర్య ఫలాలు అందరికీ అందాలన్నదే బీజేపీ లక్ష్యం**

కరీంనగర్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చైనా ఆలోచనలను అమలు చేసే వ్యక్తి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. చైనా ఆదేశాలతోనే బంగ్లాదేశ్ ఘటనపై రాహుల్ గాంధీ నోరు విప్పడం లేదని విమర్శించారు. నెహ్రూ కుటుంబానికి రాజకీయ లబ్ది కోసం దేశ మహనీయుల త్యాగాలను కనుమరుగు చేసే కుట్ర చేస్తున్నారని, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనను తెరమరుగు చేస్తున్నారని మండిపడ్డారు. స్వతంత్ర్య ఫలాలు అందరికీ అందాలనే లక్ష్యంతోపాటు మహనీయుల త్యాగాలను స్మరించుకునేందుకు 'హర్ ఘర్ తిరంగా' పేరిట కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. భారతీయ యువ మోర్చా ఆధ్వర్యంలో ఈరోజు కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ నుండి భారీ ఎత్తున 'హర్ ఘర్ తిరంగా' యాత్రను ప్రారంభమైంది. బండి సంజయ్ ఈ యాత్రకు విచ్చేసి తెలంగాణ చౌక్ నుండి టవర్ సర్కిల్ వరకు నడిచారు. భారీ ఎత్తున తరలివచ్చిన యువకులు, విద్యార్థులు మువ్వెన్నెల జెండాను చేత పట్టుకుని మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ కదం తొక్కారు. బండి సంజయ్ తో కలిసి అడుగులో అడుగు వేసుకుంటూ ముందుకు సాగారు. అంతకుముందు బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు బీజేవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్రను నిర్వహిస్తున్నాం. ఇంటిపైన జాతీయ జెండాను ఎగరేయడం, సెమినార్లు నిర్వహించడం, దేశం కోసం త్యాగం చేసిన మహనీయుల విగ్రహాలను శుద్ధి చేసి పుష్పార్చన చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. మూడు రంగుల జాతీయ జెండా...మనందరి ఆత్మగౌరవ పతాకం. జెండా, ఎంజెడాలను పక్కనపెట్టి చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ తమ ఇండ్లపై మువ్వెన్నల జెండాను ఎగరేయండి. దేశభక్తుల ఫొటోలను పంద్రాగస్టు వరకు వాట్సప్ డీపీలుగా పెట్టుకోండి. ఈ దేశాన్ని గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్. అట్లాగే ఎంతో మంది మహనీయులు దేశం కోసం బలిదానం చేశారు. కాంగ్రెస్ నేతలు మాత్రం నెహ్రూ కుటుంబానికి లబ్ది చేయడమే లక్ష్యంగా చరిత్రను తెరమరుగు చేసే యత్నం చేసింది. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కాలని చూస్తోంది. అంబేద్కర్ ఆలోచనలు లేకుండా చేయాలని కుట్ర చేస్తోంది. కుల, మత, ప్రాంతాల పేరుతో ప్రజలను చీల్చే కుట్రలు చేస్తోంది. నెహ్రూ అరాచక, అనాలోచిత విధానాలవల్ల విభజన గాయాలు ఇంకా మనల్ని వెంటాడుతున్నాయి. ఆనాడు లక్షల మంది చనిపోయారు. కోట్లాది మంది నిరాశ్రయులయ్యారు. ఇవన్నీ గుర్తు చేయడంతోపాటు మహనీయులను స్మరించుకునేందుకు తిరంగా యాత్ర చేస్తున్నం. అంబేద్కర్ స్పూర్తితో మోదీ పాలనను కొనసాగిస్తున్నారు. 370 ఆర్టికల్ పేరుతో కాశ్మీర్ దేశంలో అంతర్భాగం కాకుండా కాంగ్రెస్ కుట్ర చేస్తే... మోదీ 370 ఆర్టికల్ ను రద్దు చేసి కాశ్మీర్ భారత్ లో అంతర్భాగమని నిరూపించిన వ్యక్తి మోదీ. రాహుల్ గాంధీ మాత్రం అంకుల్ శ్యాం పిట్రోడా వాడుతున్న అమెరికా భాషను ఉపయోగిస్తున్నడు. చైనా ఆలోచనను అమలు చేసే వ్యక్తి రాహుల్ గాంధీ. బంగ్లాదేశ్ పై రాహుల్ నోరెందుకు విప్పడు? చైనా వద్దన్నది రాహుల్ నోరు మూసుకున్నడు.. కాంగ్రెస్ చేస్తున్న ఇట్లాంటి కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూనే... దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తు చేసేందుకే మోదీ నాయకత్వంలో కేంద్రం ప్రతి ఏటా తిరంగా పండుగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నం. దేశ స్వాతంత్ర్యం వచ్చింది కాంగ్రెస్ కోసం కాదు... అందరి కోసం... రాజ్యాంగ ఫలాలు నెహ్రూ కుటుంబం కోసమే కాదు... ప్రతి ఒక్కరివి. ఈ దేశంలో ఉన్న అట్టడుగునున్న పేద వాడికి సైతం రాజ్యాంగ ఫలాలు అందాలన్నదే అంత్యోదయ సిద్ధాంతం. ఇవన్నీ స్మరించుకుంటూ మహనీయుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలనే సంకల్పంతోనే నిర్వహిస్తున్న ఈ తిరంగా పండుగను విజయవంతం చేయాలని కోరుతున్నానని అన్నారు. తెలంగాణ ప్రజలంతా తక్షణమే మీ ఫోన్ వాట్సప్ డీపీలను మార్చండి. దేశభక్తుల ఫొటోలు, మువ్వెన్నెల జెండాను డీపీలుగా పెట్టుకోవాలి. ప్రతి భారతీయుడు తమ తమ ఇండ్లపై మువ్వన్నెల జెండాను ఎగరేయాలి. ఈ విషయంపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు భారతీయ యువ మోర్చా ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నామని అన్నారు.

# పిల్లల మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి

## హాట్ స్పాట్స్ వద్ద కంప్లైంట్ బాక్సు ఏర్పాటు చేయాలి

సిద్దిపేట: షీటీమ్ భరోసా సెంటర్ స్నేహిత సిబ్బందికి కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. షీ టీమ్, భరోసా, స్నేహిత, సిబ్బంది అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. గుర్తించిన ఈవిటీజింగ్ తదితర కార్యక్రమాలు జరిగే గుర్తించిన హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

హాట్స్పాట్ పరిసర ప్రాంతాలలో షీటీమ్ కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని మహిళా ఇన్స్పెక్టర్ దుర్గా కు సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్,, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని తెలిపారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీ టీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్




అమ్మాయిలకు అందిస్తున్న సేవలు గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. మైనర్ అబ్బాయిలు అమ్మాయిలు కనబడితే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం హాట్స్పాట్ వద్ద విసిబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీ టీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్ సిబ్బంది, మహిళ స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నెక్స్ట్ లిస్ట్ లో అనిల్....

అదిలాబాద్: కారు దిగేస్తున్న ఎమ్మెల్యేల సరసన చేరేందుకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తహతహ లాడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో బోథ్ నుంచి బీఆర్ఎస్ తరఫున గెలిచిన అనిల్ జాదవ్?. అధికార పార్టీ నేతలతో పోటీపడుతూ? ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకునే పనిలో పడటంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన గోడ దూకేందుకు సిద్ధంగా ఉన్నారని.. గత కొంతకాలంగా ప్రచారం జరుగుతున్నా? తాజా ఎపిసోడ్‌తో ఆ ప్రచారం నిజమని నమ్మాల్సి వస్తోందంటున్నారు పరిశీలకులు. రెండు రోజుల క్రితం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వ్యవహరించిన తీరుతో కాంగ్రెస్‌లో చేరనున్న ఎమ్మెల్యేల్లో నెక్ట్స్ అనిల్ జాదవ్ ఉన్నారనే ప్రచారం ఊపందుకుంది. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క? గత బుధవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పరిధిలోని పిప్రి గామంలో పర్యటించారు. సరిగ్గా ఏడాదిన్నర క్రితం అంటే గతేడాది మార్చి 16న ఇదే గ్రామం నుంచి పీపుల్స్ మార్చ్ పాదయాత్రను ప్రారంభించారు భట్టి. సీఎల్పీ నేత హోదాలో నాడు పాదయాత్ర చేసిన భట్టి?. తమ పార్టీ అధికారంలోకి వస్తే పిప్రి గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీలను అమలు చేయడంలో భాగంగా గత బుధవారం పిప్రిలో పర్యటించారు భట్టి. ఐతే ఈ సభలో కాంగ్రెస్ నేతలతో పోటీపడుతూ మరీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్?. ప్రభుత్వ పెద్దలను ప్రసన్నం చేసుకునేలా మాట్లాడిన తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇదే ఇప్పుడు అనేక ఊహాగానాలకు తెరలేపింది. ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన డిప్యూటీ సీఎం భట్టి సభకు ఆదిలాబాద్ జిల్లాలోని నలుగురు ఎమ్మెల్యేలకు ఆహ్వానం పంపారు. వీరిలో ఇద్దరు బీఆర్ఎస్, ఒకరు బీజేపీ ఎమ్మెల్యే ఉండగా, మిగిలిన ఎమ్మెల్యే కాంగ్రెస్‌కు చెందిన వారు. ఐతే బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హెలిపాడ్ వద్దే భట్టిని కలిసి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అసలు అటువైపే చూడలేదు. ఇక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఎడ్మ బొజ్జు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఈ ఇద్దరిలో అనిల్ జాదవ్ హాజరే చర్చకు దారితీసింది. డిప్యూటీ సీఎం సభకు భారీ అనుచరగణంతో కలిసి వచ్చిన అనిల్ జాదవ్? డిప్యూటీ సీఎం ఆశీస్సులు ఉండాలనే స్థాయిలో పెర్ఫార్మెన్స్ చేయడమే పొటిలికల్ సర్కిల్స్‌లో హాట్ డిబేట్‌కు తెరలేపింది. డిప్యూటీ సీఎం భట్టి సభలో బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ స్పీచ్ చూసి అంతా ఆశ్చర్యపోయారు. విపక్షానికి చెందిన ఎమ్మెల్యే డిప్యూటీ సిఎం భట్టిని తెగ పొగిడేయడం వెనుక రీజనేంటి? అనేది తెలుసుకోలేక స్థానిక బీఆర్ఎస్ నేతలతోపాటు కాంగ్రెస్ నేతలు జుట్టు పీక్కుంటున్నారు. కాంగ్రెస్ నేతలు సైతం ఆశ్చర్యపోయేలా అనిల్ జాదవ్ పొగడ్తలున్నాయంటున్నారు. తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని కాసేపు మరచిపోయిన అనిల్ జాదవ్? తనలో ఇంకా కాంగ్రెస్ రక్తమే ప్రవహిస్తోందని సంకేతాలిచ్చారా? అనే చర్చ జరుగుతోంది. ఒకనొనొక దశలో మన ప్రభుత్వం అంటూ అనిల్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. వాస్తవానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు కాంగ్రెస్ పార్టీతో పాటు.. ఆ పార్టీలోని కొందరు నేతలతో విడదీయరాని అనుబంధం ఉంది. 2004లో తెలంగాణ ఉద్యమ సమయంలో టి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనిల్ జాదవ్ పనిచేశారు. అనంతరం టీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. 2009, 2014 ఎన్నికల్లో బోథ్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూశారు. 2018లో కాంగ్రెస్ పార్టీ టికెట్ నిరాకరించడంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఓడిపోయారు. ఎన్నికల అనంతరం 2019లో మళ్లీ టి.ఆర్.ఎస్ గూటికి చేరి నేరడిగొండ జడ్పీటీసీగా విజయం సాధించారు. ఇక ఇటీవల జరిగిన ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు అనిల్ జాదవ్. అయితే ఎన్నికల అనంతరం రాష్ట్రంలో పరిణామాలు మారిపోతుండటంతో ఒక్కొక్కరుగా బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో పాటు ఆసిఫాబాద్ నుండి గెలుపొందిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి కూడా పార్టీ మారుతారని జోరుగా ప్రచారం జరిగింది. ఇప్పుడు అనిల్ జాదవ్ వ్యవహారశైలిని చూస్తే నెక్ట్స్ లిస్టులో ఉన్నది ఆయనే అన్న ప్రచారానికి బలం చేకూరుతోందంటున్నారు.

# హిండెన్ బర్గ్ రిపోర్టుపై ఇన్వెస్టర్లు బీ అలర్ట్

న్యూయార్క్: అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆగస్ట్ 10, 2024న ప్రచురించిన నివేదికలో తమపై చేసిన ఆరోపణలపై సెబీ ఛైర్ పర్సన్ మాధవిపురి బుచ్ స్పందించారు. ఆ నివేదికలో ఏ వాస్తవం లేది మాధవిపురి బుచ్ దంపతులు స్పందించారు. తమ జీవితం తెరిచిన పుస్తకం అన్నారు. మరోవైపు, ఆ రిపోర్టులో ఆరోపణలు ఎదుర్కొన్న అదానీ గ్రూప్ సైతం వాటిని తీవ్రంగా ఖండించింది. ఉద్దేశపూర్వకంగానే హిండెన్ బర్గ్ రీసెర్చ్ తమ సంస్థపై మరోసారి నిరాధార ఆరోపణలు చేసిందని అదానీ గ్రూపు స్పష్టం చేసింది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ తాజా నివేదికపై సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా స్పందించింది. పెట్టుబడిదారులు ప్రశాంతంగా ఉండాలని, ఆ నివేదికను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఓ ప్రకటన విడుదల చేసింది.ఆగస్ట్ 10, 2024న హిండెన్‌బర్గ్ రీసెర్చ్ విడుదల చేసిన నివేదికపై పెట్టుబడిదారులు అప్రమత్తంగా ఉండాలని, ఏ అనుమానం అక్కర్లేదని సెబీ పేర్కొంది. ఈ రిపోర్టులో వాస్తవాలు లేవని పేర్కొన్న సెబీ, మరోవైపు అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలపై విచారణ దాదాపు పూర్తి కావొచ్చిందని తమ ప్రకటనలో సెబీ తెలిపింది. '3 జనవరి 2024 నాటికి సెబి అదానీ గ్రూప్‌పై 24 ఇన్వెస్టిగేషన్స్ చేసి అందులో 22 పూర్తి చేసిందని సుప్రీం కోర్టు గుర్తించింది. సెబి పూర్తి స్థాయి దర్యాప్తును ముమ్మరం చేసినట్లు సుప్రీంకోర్టుకు తెలిపింది. తమ దర్యాప్తులో భాగంగా సెబీ 100 సమన్లు, సుమారు 1,100 లేఖలు, ఇమెయిల్స్ పంపింది. దర్యాప్తులో పలు నియంత్రణ సంస్థలు, ఏజెన్సీల సహకారాన్ని సైతం కోరింది. 300 డాక్యుమెంట్స్ లో దాదాపు 12,000 పేజీల విచారణ పత్రాలు రూపొందించాం.హిండెన్‌బర్గ్ ఏడాదిన్నర కిందట విడుదల చేసిన నివేదిక ఆధారంగా అదానీ గ్రూపుపై దర్యాప్తు కొనసాగుతోంది. సెక్యూరిటీస్ చట్టాల ప్రకారం వందల కొద్ది డాక్యుమెంట్స్ పరిశీలించాం. సంబంధిత వ్యక్తులు, కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి దర్యాప్తు కొనసాగించాం. హిండెన్ బర్గ్ సంస్థకు సైతం సెబీ నోటీసులు జారీ చేసింది. అన్ని వైపులా విచారణ చేయడంలో భాగంగా ఈ చర్యలు చేపట్టాం. కానీ జూన్ 27, 2024న హిండెన్ బర్గ్ కు తాము జారీ చేసిన నోటీసుల హేతుబద్ధతను ప్రశ్నించడం సమంజసం కాదు. రెగ్యులేషన్స్ 2014కి సంబంధించి చేసిన సవరణలు సరైనవే. ఎవరికో లబ్ధి చేకూర్చేందుకు సవరణలు చేయలేదు. ఇన్వెస్టర్లు, ప్రజలతో సంప్రదింపుల అనంతరం సెబీ బోర్డు సవరణలు చేస్తుంది. ఈ ప్రక్రియ పారదర్శకంగా జరిగింది కనుక సెబివెబ్‌సైట్‌లో వివరాలను ప్రచురించాం' అని సెబీ తాజా ప్రకటనలో పేర్కొంది.హిండెన్‌బర్గ్ తమపై చేసిన ఆరోపణలపై సెబీ ఛైర్ పర్సన్ మధాబిపురి బుచ్, ధావల్ బుచ్ స్పందించారు.

గౌతం అదానీ సోదరుడు వినోద్ అదానీ నిర్వహిస్తోన్న ఆఫ్ షోర్ బెర్ముడా, మారిషస్ ఫండ్స్ లో సీక్రెట్ పెట్టుబడులు పెట్టారన్న హిండెన్ బర్గ్ రీసెర్చ్ ఆరోపణల్ని తీవ్రంగా ఖండించారు. తమ జీవితం తెరిచిన పుస్తకం అని, అదానీ గ్రూపులోగానీ, ఇతర సంస్థల్లో గానీ తమ ఇన్వెస్ట్‌మెంట్స్ ను సెబీలో బాధ్యతలు చేపట్టకముందే సంస్థకు పూర్తి వివరాలు ఇచ్చామన్నారు. అదానీ సోదరుడు వినోద్ అదానీ తమ స్టాక్స్ ధరలు అమాంతం పెంచడానికి ఉపయోగించిన సంస్థలలో తాము ఎలాంటి పెట్టుబడులు పెట్టలేదని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, దర్యాప్తు ముమ్మరం చేస్తున్నామని తమపై ఉద్దేశపూర్వకంగానే హిండెన్ బర్గ్ సంచలన ఆరోపణలు చేసినట్లు పేర్కొన్నారు.

# భారత్‌కు కొద్దిలో పతకాలు ఎందులో.. ఎవరికి దూరమయ్యాయంటే..?

లండన్: పారిస్ ఒలింపిక్స్ లో భారత్ వెంటుక్రవాసిలో కొన్ని పతకాలు కోల్పోవడం క్రీడాభిమానులను నిర్వేదానికి గురిచేసింది. అ పతకాలు కూడా భారత్‌కు వచ్చి ఉంటే పతకాల సంఖ్య ఇంకాస్త పెరిగేది. అయితే త్రుటిలో చేజారిన ఆ పతకాలు భారత రెండంకెల ఆశలను వమ్ము చేశాయి. మనూ బాకర్ మరో పతకం గెలిచే అవకాశాన్ని కొద్దిలో చేజార్చుకుంది.అర్జున్ బబుత కూడా అలాగే రజత పతకాన్ని చేజార్చుకున్నాడు. ఆర్చరీలో ధీరజ్-అంకిత, షూటింగ్‌లో అనంత్‌జీత్-మహేశ్వరి, బ్యాడ్మింటన్‌లో లక్ష్యసేన్.. బాక్సింగ్‌లో నిశాంత్ దేవ్, లవ్లీనా కూడా త్రుటిలో పతకాలను చేజార్చుకున్నారు. విశ్వ క్రీడల్లో నాలుగో స్థానంలో నిలిచి త్రుటిలో చేజారిన పతకాలు ఏడు ఉన్నాయి. ఈ పతకాలే భారత్‌కు వచ్చి ఉంటే పతకాల సంఖ్య రెండంకెలు దాటి ఉండేది. భారత్‌కు కొద్దిలో పతకాలు ఎందులో.. ఎవరికి దూరమయ్యాయంటే..?

వినేశ్ ఫొగాట్..

ఈ ఒలింపిక్స్‌లో భారత్‌ను తీవ్ర ఆవేదనకు గురి చేసి హృదయాన్ని ముక్కలు చేసింది ఏదైనా ఉందంటే అది భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటే. కేవలం వంద గ్రాముల బరువు ఎక్కువగా ఉందని వినేశ్‌పై వేటు పడడంతో పతకం దూరమైంది. ఇప్పుడు దీనిపై వినేశ్ కాస్‌లో అప్పీల్ చేసింది. తీర్పు 13న రానుంది. అదే వినేశ్ ఫైనల్ చేరితే బంగారు పతకం ఖాయమయ్యేదని చాలామంది అభిప్రాయపడుతున్నారు. అయితే

పతకం లేకుండా వినేశ్ నిష్క్రమించాల్సి రావడం తీవ్ర ఆవేదనను మిగిల్చింది.

మీరాబాయ్ చాను

మీరాబాయ్ చాను కూడా కాస్తలో పతకాన్ని చేజార్చుకుంది. టోక్యో ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్ గెలిచిన చాను... కేవలం కేజీ బరువు తేడాతో పతకాన్ని కోల్పోయింది. చాను 199కిలోలు ఎత్తి నాలుగో స్థానంతో నిలవగా... థాయ్‌లాండ్ లిఫ్టర్ సురోచన కాంబవో 200 కేజీలు ఎత్తి కాంస్యాన్ని దక్కించుకుంది. అంటే కేజీ తేడాతో భారత్‌కు పతకం చేజారిందన్నమాట.

అర్జున్ బబుత

విశ్వక్రీడల్లో పురుషుల 10మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్లో అర్జున్ బబుత కూడా వెంట్రుక వాసిలో పతకాన్ని కోల్పోయాడు. కేవలం 1.4 పాయింట్ల తేడాతో కాంస్య పతకాన్ని చేజార్చుకున్నాడు.

లక్ష్యసేన్

ఈ ఒలింపిక్స్‌లో అద్భుతంగా ఆడి పతకంపై ఆశలు రేపిన లక్ష్యసేన్ కీలక మ్యాచ్‌లో చేతులెత్తేశాడు. కాంస్య పతకపోరులో తొలి సెట్ గెలిచి మంచి ఊపు మీద కనిపించిన లక్ష్య.. ఆ తర్వాత ఒత్తిడికి చిత్తయ్యాడు. దీంతో మరో పతకం చేజారింది.

మరికొందరు కూడా..

పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన మనూ బాకర్ కూడా మూడో పతకం సాధించే అవకాశాన్ని కొద్దిలో చేజార్చుకుంది. 25మీటర్ల పిస్టల్ విభాగంలో మనూ బాకర్ నాలుగో స్థానంలో నిలిచి మూడో పతకాన్ని చేజార్చుకుంది. యువ షూటర్లు మహేశ్వరి చౌహాన్, అనంత్‌జీత్‌సింగ్ నరుక, ఆర్చరీలో బొమ్మదేవర ధీరజ్, అంకిత భకత్, రెజ్లింగ్‌లో రితికా హుడా కూడా కొద్దిలో పతకాలు చేజార్చుకున్నారు.

# మీ అమ్మాయి మాదకద్రవ్యాలు అమ్మతూ మాకు దొరికింది.

## తెరపైకి మరో సైబర్ క్రైమ్

హైదరాబాద్: టెక్నాలజీ మనిషి జీవితాన్ని ఎంత సుఖవంతం చేసిందో.. అదే స్థాయిలో సమస్యలు తెచ్చిపెడుతోంది. పెరిగిన ఈ పరిజ్ఞానం ద్వారా సుఖవంతమైన జీవితాన్ని అనుభవించడం మాటేమిటో గాని.. దీని ఆధారంగా అడ్డగోలుగా సంపాదిస్తూ.. జనాలను కేటుగాళ్లు నిండా ముంచుతున్నారు. ఇందుకోసం కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. పోలీసులు ఎన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ.. పలు విధానాలలో మోసాలు చేస్తూ డబ్బులు లాగుతున్నారు.. "మత్తు పదార్థాలు అమ్మతో మీ అమ్మాయి దొరికిందని.. ఆమెపై కేసు లాంటివి నమోదు చేయకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలని.. మీ కూతుర్ని కిడ్నాప్ చేశామని.. వదిలిపెట్టాలంటే డబ్బు ఇవ్వాల్సిందేనని" ఇలా రకరకాలుగా మాట్లాడుతూ.. జనాలను బురిడీ కొట్టిస్తున్నారు..నిర్మల్ జిల్లాలోని బైంసా మండలం ఇలెగం గ్రామానికి చెందిన కాంబ్లే వెంకటేష్ అనే వ్యక్తికి ఫోన్ నెంబర్ నుంచి కాల్ వచ్చింది. ఆ సమయంలో అతడు ఫోన్ ఎత్తలేదు. ఎందుకైనా మంచిదనుకొని ట్రూ కాలర్లో చెక్ చేశాడు. అందులో పోలీస్ అధికారి పేరు డిస్ ప్లే అయింది. దానికి బ్లూ టిక్ కూడా ఉంది. ఎందుకైనా మంచి దాని కాల్ బ్యాక్ చేశాడు.. అతడు ఫోన్ చేయడమే ఆలస్యం.. ఎత్తిన వ్యక్తి.."మీ కూతురు పేరు శృతి.. మాదకద్రవ్యాలు అమ్ముతుంటే హైదరాబాదులో పట్టుకున్నాం. నిమిషాల్లోనే ఇక్కడికి రావాలి. ఆమెను ఈ కేసుల నుంచి బయట పడేయాలంటే నగదు ఫోన్ పే చేయాలని" సూచించాడు. ఆ కాల్ తో ఒకసారిగా వెంకటేష్ భయపడ్డాడు. ఆ తర్వాత కాస్త తెలివిగా ఆలోచించి.. తన కూతురు చదువుతున్న గురుకుల పాఠశాలకు ఫోన్ చేశాడు. ఆ పాప స్కూల్లో ఉందని ప్రిన్సిపాల్ తెలిపాడు. దీంతో వెంకటేష్ ఒకసారిగా ఊపిరి పీల్చుకున్నాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు.హైదరాబాదులోని ఓ 80 సంవత్సరాల వృద్ధురాలికి ఫోన్ వచ్చింది. ఆమె ఫోన్ ఎత్తగానే.. అవతలి వ్యక్తులు బెదిరింపులు మొదలుపెట్టారు. "మాదకద్రవ్యాలు మీ ఫోన్ నెంబర్ ద్వారా పార్సిల్ అవుతున్నాయని మాకు సమాచారం అందింది. మావద్ద ఆధారాలు కూడా ఉన్నాయి.. హైదరాబాద్ నుంచి ఢిల్లీకి మాదకద్రవ్యాలు రవాణా అవుతున్నాయి. మీ మీద కేసు నమోదు చేసేందుకు మేము ప్రయత్నిస్తున్నాం. మీ దగ్గర ఉన్న నగదు కూడా రీ వెరిఫికేషన్ కోసం మాకు పంపించాలి. ఈ ఫోన్ కాల్ మేము పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి చేస్తున్నామని" అవతలి వ్యక్తులు చెప్పారు. ఇది నిజమే అనుకొని భావించిన ఆ వృద్ధురాలు.. తన వద్ద ఉన్న నగదును ఆ ఫోన్లో మాట్లాడిన వ్యక్తులు చెప్పిన నంబర్ కు పంపించింది. ఆ తర్వాత ఆ నెంబర్ కి ఫోన్ చేస్తే వారు ఎత్తలేదు. దీంతో మోసపోయానని భావించి.. ఆ విషయాన్ని తన కుమారుడికి చెప్పింది. వెంటనే అతను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.వచ్చిన ఈ ఫిర్యాదుల ఆధారంగా సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తులో వేగం పెంచారు. వచ్చిన ఫోన్ కాల్స్, ఖాతా నంబర్లు, లొకేషన్ ఆధారంగా విచారణ సాగిస్తున్నారు. అయితే ఇతర ఫోన్ కాల్స్ ను ఎత్తొద్దని పోలీసులు చెబుతున్నారు.

# జ్యూవలరీ షాప్ దొంగలు అరెస్టు

మేడ్చల్: తూముకుంట కృష్ణ జ్యూవలరీ షాపులో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. రాజస్థాన్ కు చెందిన నలుగురు వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. పోలీస్ టీమ్ లుగా విడిపోయి 300 సీసీ కెమెరాలను ఫాలో చేస్తూ వెళ్లగా అల్వాల్ సర్యనగర్ లో నిందితులు ఇద్దరు నిందితులు పట్టుబడినట్లు డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. ప్రధాన నిందితుడు హనుమంత్ సింగ్, మరో నిందితుడు శంకర్ సింగ్ లను పోలీసులు మీడియా ముందు ప్రవేశపెట్టారు. కాగా మరో ఇద్దరు నిందితులు శంకర్ సింగ్, జమాల్ సింగ్ లు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రెండు నెలల కిందట రాజస్థాన్ నుంచి నగరానికి వచ్చిన ఎ టూ, ఎ త్రీ నిందితులు శంకర్ లు డ్రైవర్లుగా పనిచేస్తూ భారీ చోరీకి పథకం వేసుకున్నారని, ఈ క్రమంలోనే రాజస్థాన్ లో ఉన్న స్నేహితులు హనుమంత్ సింగ్, జలాల్ సింగ్ లను నగరానికి రప్పించి దొంగతనానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడించారని డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. తూముకుంటలో కృష్ణ జ్యూవలరీ షాపులో చోరి చేయడానికంటే ముందు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఓ బైకును దొంగిలించి అదే బైకుపై వచ్చి జ్యువలరీ షాపులో నగలు చోరికి పాల్పడినట్లు డీసీపీ తెలిపారు. వీరి నుంచి చోరికి గురైన సొత్తులో 11.5 తులాల బంగారం, 46 కేజీల వెండి ఆభరణాలు, బైకు, సెల్ ఫోన్ ను రీకరి చేసినట్లు పోలీసులు తెలిపారు. మరో ఇద్దరు నిందితులను త్వరలోనే పట్టుకుంటామని, వారి నుంచి మిగతా సొత్తు స్వాధీనం చేసే అవకాశం ఉందన్నారు.

# బతుకమ్మ చీరల స్థానంలో బహుమతులు

కరీంనగర్: తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద పండుగలు బతుకమ్మ, దసరా, బోనాలు. రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాల ప్రజలు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొనే పండుగలు ఇవీ. అందుకే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఈ పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నారు. ఇక తెలంగాణ ఉద్యమ సమయంలో బతుకమ్మ కూడా కీలక పాత్ర పోషించింది. కేసీఆర్ తనయ, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జాగృతి పేరుతో స్వచ్ఛంద సంస్థను స్థాపించి బతుకమ్మ పండుగను రాష్ట్ర వ్యాప్తం చేసింది. తెలంగాణ ఉద్యమంలోనూ బతుకమ్మలు ఆడుతూ ఆందోళనలు చేసిన సందర్భాలు ఉన్నాయి. బోనాలు ఎత్తిన రోజులు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కేసీఆర్ తెలంగాణ వచ్చాక బతుకమ్మ, దసరా, బోనాల పండుగలను అధికారికంగా నిర్వహించడం ప్రారంభించారు. ఇక బతుకమ్మ అంటేనే అమ్మవారు. అమ్మవారి స్వరూపమైన ఆడ పడుచులకు బతుకమ్మ సందర్భంగా చీరలు పంపిణీ చేసే కార్యక్రమానికి కూడా కేసీఆర్ శ్రీకారం చుట్టారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకునేందుకు, అదే సమయంలో బతుకమ్మ పండుగ వేళ.. ధనిక, పేద అని తేడా లేకుండా ఆడపడుచులంతా కొత్త బట్టలు కట్టుకోవాలన్న ఉద్దేశంతో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. రేషన్ కార్డులో పేరు ఉన్న మహిళలందరికీ చీరలు పంపిణీ చేస్తూ వచ్చారు. 2023 బతుకమ్మ పండుగ సందర్భంగా కూడా చీరలు పంపిణీ చేశారు. ఎన్నికల కోడ్ తర్వాత పంపిణీ ఆపేశారు. అయితే ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యారు. బతుమక్మ చీరల పంపిణీ విషయంలో రేవంత్‌రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది.ఏటా బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు ఉచితంగా అందిస్తున్న చీలర పంపిణీ నిలిపివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. చీరల తయారీకి ఇప్పటి వరకు ఆర్డర్ ఇవ్వలేదు. దీంతో పంపిణీ లేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బతుకమ్మ చీరల పంపిణీ పెద్ద గోల్‌మాల్ పథకమని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఆరోపించారు. దీంతో బతుకమ్మ చీలర పథకం స్థానంలో మరో స్కీమ్ తీసుకురావాలని రేవంత్ రెడ్డి ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు ఇప్పటికే నిర్ణయానికి వచ్చింది. అయితే బతుకమ్మ చీరల పంపిణీ నిలిపివేస్తే మహిళా లోకం నుంచి ఏమైనా అభ్యంతరాలు వ్యక్తం అవుతాయా అని చిన్న చిన్న లీకుల ద్వారా అభిప్రాయం తెలుసుకునే పని చేస్తోంది.గత ప్రభుత్వం అందించిన ఈ బతుకమ్మ చీరలు నాసిరకంగా ఉన్నాయని మహిళల్లోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. కేసీఆర్ కూతురు కవిత ఈ చీరలే కడుతుందా అని కూడా విమర్శించారు. కొన్ని చోట్ల చీరలను దహనం చేశారు. ఈ నేపథ్యంలో చీరల పంపిణీకి బదులుగా మరో స్కీమ్ పై అధికారులు కసరత్తు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో మహిళలకు ఏమైనా బహుమతులు ఇస్తారా? ఆర్థిక సాయం చేస్తారా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. పండగల సమయంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఏమైనా బహుమతులు ఇస్తున్నాయా? నగదు పంపిణీ చేస్తున్నాయా? అనే విషయాలను పరిశీలించి, బతుకమ్మ చీరల పంపిణీ నిలిపివేసున్నట్లు అధికారికంగా ప్రకటిస్తారని తెలుస్తోంది. తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాల్లోని మహిళలకు నగదు ఇస్తే ఎలా ఉంటుంది?ఒక్కొక్కరికి ఎంత ఇవ్వాలి? ఆర్థిక సాయం చేస్తే ప్రభుత్వంపై ఎంత భారం పడుతుంది వంటి వివరాలు తెలుసుకుంటున్నట్లు సమాచారం.

# దూసుకెళ్తున్న హైడ్రా...

హైదరాబాద్: హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్, అస్సెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ.. సింపుల్‌గా హైడ్రా.. హైదరాబాద్ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది ఈ ఏజెన్సీని.. ఇప్పుడీ హైడ్రా రంగంలోకి దిగింది. అక్రమార్కుల గుండెల్లో బుల్డోజర్లను పరుగులెత్తిస్తోంది. ఆక్రమణ అని కన్ఫామ్ అయితే చాలు.. సీన్‌లోకి ఎంట్రీ ఇస్తోంది. ఆక్రమణలను మీరు కూలుస్తారా? మమ్మల్ని కూల్చమంటారా? అని వార్నింగ్ ఇస్తోంది.తెలంగాణ రాష్ట్ర ఆస్తుల పరిరక్షణే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన హైడ్రా? దూసుకెళ్తోంది. హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టిన ప్రాంతాల్లో కొరడా ఝుళిపిస్తోంది. చెరువులు, కబ్జా స్థలాల్లో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తూ ఆక్రమణదారుల గుండెల్లో నిద్రపోతోంది. ఫిర్యాదులు అందిన వెంటనే స్పందిస్తూ చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఆస్తుల సంరక్షణలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చురుకుగా వ్యవహరిస్తూ ఫుల్ స్పీడుమీదున్నారు.ఇక రాజేంద్రనగర్ పరిధి శివరాంపల్లిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేసింది హైడ్రా. చెరువును ఆక్రమించిన కబ్జాదారులు ఏకంగా ప్లాట్లు వేసి చేపట్టిన నిర్మాణాలను నేలమట్టం చేసింది. మొత్తం 5 బిల్డింగులతో పాటు ఓ 25 కాంపౌండ్ వాల్స్‌ను జేసీబీ సాయంతో హైడ్రా కూల్చేసింది. అక్రమ నిర్మాణాల తొలగింపును ఎవరు అడ్డుకోకుండా పోలీసుల భారీగా బందోబస్తు నడుమ ఈ కూల్చివేతలు జరిగాయి.అక్రమ కట్టడాలు రాజకీయ నాయకులకు చెందినవైనా సరే? ఏమాత్రం వెనక్కి తగ్గట్లేదు హైడ్రా. బిల్డింగులను కూల్చివేస్తుంటే అడ్డుకోవడానికి వచ్చిన బహదూర్‌పుర ఎమ్మెల్యే మహమ్మద్ ముబీన్‌ను సైతం అదుపులోకి తీసుకున్నారు. అంతేకాదు స్థానిక కార్పొరేటర్‌తో పాటు పలువురిని అదుపులోకి తీసుకుని మరీ? కూల్చివేతలను కంటిన్యూ చేశారు అధికారులు. అంతకుముందు చందానగర్, కుత్బుల్లాపూర్‌లోని అక్రమ కట్టడాలను సైతం ఇలానే కూల్చేశారు. చెరువులు, కబ్జా భూములపై నిర్మాణాలు జరిపారన్న కంప్లైంట్ వస్తే చాలు? వెంటనే అక్కడ వాలిపోతున్నారు హైడ్రా అధికారులు. పెద్ద చిన్నా ఏం లేదు?అక్రమ నిర్మాణాలు చేస్తే అందరూ ఒకటేనన్న ప్రభుత్వ ఆదేశాలతో మాంచి దూకుడు మీదున్నారు.హైడ్రా డిపార్ట్‌మెంట్ మార్షల్స్.. ఆఫీఈ బృందాలు.. ఎక్స్‌కవేటర్లు.. పోలీసులు.. అవసరమైతే హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నేరుగా అక్కడికి వెళుతున్నారు. ఫిర్యాదు రాగానే.. ముందుగా స్థానిక అధికారులు పరిశీలిస్తున్నారు. ఆ తర్వాత రెవెన్యూ, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్స్ వద్ద ఉన్న మ్యాపులు, సాటిలైట్ పిక్స్‌తో కంపేర్ చేసుకుంటున్నారు. ఒక్కసారి అక్రమ కట్టడమని తేలిందా.. దాని పని ఖతం.. నిజానికి గతంలో నోటీసులతోనే వ్యవహారం నిలిచిపోయేది. కానీ ఇప్పుడలా కాదు.. గంటల్లోనే వ్యవహారం ముగిసిపోతుంది.ప్రభుత్వ విభాగాలన్ని ఏకతాటిపైకి రావడంతో.. అన్ని పనులు చకాచకా జరిగిపోతున్నాయి. దీంతో కబ్జాదారుల వెన్నులో వణుకు పుడుతోంది. చెరువులు, నాలాలు, మూసీ పరివాహక ప్రాంతాల్లో,, ప్రభుత్వ స్థలాల్లో వేసిన లే అవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారి పరిస్థితి ఇప్పుడు ఆందోళనకరమే అని చెప్పాలి.నిజానికి హైడ్రా అనే దానిని చాలా మంచి ఆశయంతో తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇది ఓ స్వతంత్ర వ్యవస్థ. జీహెచ్ఎంసీ పరిధితో పాటు శివారులోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీలన్ని దీని కిందకు వస్తాయి. ఈ పరిధిలో ఎలాంటి విపత్తు జరిగినా రక్షణ చర్యలు చేపట్టే బాధ్యత హైడ్రాకు ఉంటుంది. అది ఎలాంటి ప్రమాదమైనా కావొచ్చు. వాహన ప్రమాదాలను మొదలు పెడితే.. అగ్ని కావొచ్చు, వరదలు కావొచ్చు.. ఇలా ప్రమాదమేదైనా హైడ్రా రంగంలోకి దిగుతుంది. ఎట్ ది సేమ్ టైమ్.. అలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా హైడ్రాదే.. దీనికి కావాల్సిన నిర్ణయాలు తీసుకునే హక్కు కూడా ఉంది హైడ్రాకు.. అందుకే అలాంటి ప్రమాదాలు, నష్టాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది.

అక్రమ కట్టడాల యజమానులకు ఇప్పటికే ఓ అల్టిమేటమ్ జారీ చేసింది. మీరు కట్టినవాటిని మీరే కూల్చేయండి. లేదంటే తాము వచ్చి కూల్చేస్తామని వార్నింగ్ ఇచ్చింది. ఇందులో ఎలాంటి రాజకీయాలకు తావు లేదంటుంది. నాకు వాళ్లు తెలుసు.. వీళ్లు తెలుసు అని చెప్పి తప్పించుకునే చాన్స్ కూడా లేదు. తప్పు చేస్తే అనుభవించక తప్పదంటోంది. అయితే హైడ్రా మెయిన్ ఫోకస్ చెరువుల ఆక్రమణలపైనే ఉంది. భారీ వర్షాలు కురిసే టైమ్‌లో వర్షం కురిసే టైమ్‌లో నీరు చెరువులకే చేరుకోవాలి. కానీ ఈ చెరువుల ఆక్రమణల కారణంగా వరద నీరు రోడ్డుపైనే నిలిచిపోతుంది. లోతట్టు ప్రాంతాలన్ని ముంపులో ఉండిపోతున్నాయి. అందుకే ముందు కబ్జా కోరల నుంచి మొదట చెరువులను విడిపించాలని డిసైడ్ అయ్యారు.దీనికి ప్రభుత్వం కూడా ఫుల్ పవర్స్ ఇవ్వడంతో ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు.

# కాంగ్రెస్ కు కామధేనువుగా మారిన మెఘా ఇంజనీరింగ్ కంపెనీ

కమిషన్ల కోసం రాష్ట్ర సర్కార్ "మేఘా"కు కొమ్ము కాస్తోంది

మేఘా కంపెనీపై గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలు..ఇప్పుడు మౌనం ఎందుకు..?

బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి

హైదరాబాద్;కాంగ్రెస్ కు మెఘా ఇంజనీరింగ్ కంపెనీ కామధేనువుగా మారిందని,కమిషన్ల కోసం రాష్ట్ర సర్కార్ "మేఘా"కు కొమ్ము కాస్తోందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. సుంకిశాల ఘటనకు మెఘా సంస్థదే బాధ్యతని చెబుతున్న వాటర్ బోర్డు. మేఘా కంపెనీపై రాష్ట్ర సర్కార్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా హాల్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర సర్కార్ కు, ప్రజలు, ప్రాజెక్టుల కంటే...కమిషన్లపైనే ఎక్కువ దృష్టి పెడుతోందని విమర్శించారు.మేఘా కంపెనీపై గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలు.....ఇప్పుడు మౌనం ఎందుకు..? మాజీ సీఎం, తాజా సీఎం మధ్యలో మేఘా కలిసి రాష్ట్రాన్ని దోపిడి చేస్తున్నారు. మేఘా సంస్థపై చర్యలు తీసుకుని, బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి. తప్పు జరిగితే కేంద్ర సంస్థ షోకాజ్ ఇచ్చింది, రాష్ట్ర సర్కార్ ఎందుకివ్వడం లేదని ప్రశ్నించారు. మేఘాపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన, పోరాటం చేస్తామని హెచ్చరించారు. కోట్లాది రూపాయాల ప్రజాధనం, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతోన్న మేఘా ఇంజనీరింగ్ సంస్థపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర సర్కార్ ఎందుకు వెనకంజ వేస్తోందో అర్థం కావడం లేదని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సుంకిశాల ప్రాజెక్టు పాక్షికంగా కూలిన ఘటనకు పూర్తి బాధ్యత నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ కంపెనీదే అని వాటర్ బోర్డు చెప్పున్నప్పటికీ, ప్రభుత్వం ఇంకా ఎందుకని ఆ కంపెనీపై చర్యలు తీసుకోకుండా వెనకాడుతోందని అన్నారు.మేఘా కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలన్న ప్రతిపక్షాల డిమాండును ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదు. ఎందుకు మోఘా కంపెనీని ఉపేక్షిస్తోందని ఏలేటి ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సుంకిశాల ప్రాజెక్టుపై ప్రేమ కంటే దాని ద్వారా వచ్చే కమిషన్లపైనే ఆసక్తి ఎక్కువ. అందుకే ప్రాజెక్టు కాంట్రాక్టరయిన మేఘా కంపెనీ నాసిరకం పనులు చేస్తున్నా, రిటేనింగ్ వాల్ పడిపోయినా. పట్టించుకోకుండా వెనకేసుకు వస్తున్నారు.మెగా ఇంజనీరింగ్ సంస్థ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిందని ప్రతిపక్షంలో ఉండగా రేవంత్ రెడ్డితో సహా పలువురు కాంగ్రెస్ పెద్దలు ఆరోపించారు. మరి అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పెద్దలు ఎందుకని మేఘా కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టలేదు. కమిషన్లకు ఆశపడి కాంగ్రెస్ సర్కారు మేఘా ఇంజనీరింగ్ సంస్థను వదిలేయడంతోనే ఇపుడీ సుంకిశాల ప్రమాదం జరిగింది. ముందే చర్యలు తీసుకుని ఉంటే ఈ ఘటన జరిగేదేకాదు. ఇంత జరుగుతున్నా...మొన్ననే అమృత్ స్కీములో కేంద్రం ఇచ్చిన నిర్మాణ పనులను కూడా రాష్ట్ర సర్కారు మేఘా ఇంజనీరింగ్ సంస్థకే కట్టబెట్టింది. ఇపుడు సిఎం సొంత అసెంబ్లీ సెగ్మెంట్ లో కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణ పనులను కూడా మేఘా కంపెనీకే ఇచ్చే అవకాశం ఉంది. నాసిరకం పనులు చేస్తున్న మేఘా కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టకుండా ఇంకా నిర్మాణ పనులు ఎందుకు ఇస్తున్నట్టు ... కమిషన్ల కోసమే కదా అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెసు సర్కారు నడుస్తోంది. తెలంగాణ రాష్ట్రం కాంట్రాక్టర్లకు భోజ్యమైంది. ప్రభుత్వం ఏదైనా పెత్తనం మాత్రం మేఘా కంపెనీదే అవుతోంది. వేల కోట్ల ప్రజాధనం కాంట్రాక్టర్ల పాలవుతోంది. కాంగ్రెసుకు మేఘా ఇంజనీరింగ్ కంపెనీ కామధేనువుగా మారిందని ఆరోపించారు మహేశ్వర్ రెడ్డి. త్వరలో జరగనున్న మహారాష్ట్ర, హర్యానా, ఝార్ఖండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫండ్ కోసమే ఇపుడు మేఘా కంపెనీకి సీఎం రేవంత్ రెడ్డి వంత పాడుతున్నారు. అందుకే సుంకిశాల ప్రాజెక్టులో నాసిరకం పనులు చేయడంతో పాక్షికంగా ప్రాజెక్టు కూలినప్పటికీ మేఘా కంపెనీపై చర్యలు తీసుకోకుండా సిఎం రేవంత్ రెడ్డి వెనుకేసుకొస్తున్నారు. తన నిర్లక్ష్య వైఖరితో సుంకిశాల ప్రాజెక్టు పాక్షికంగా కూలడానికి కారణమైన నిర్మాణ సంస్థ మేఘా కంపెనీని తక్షణమే బ్లాక్ లిస్టులో పెట్టాలని,జరిగిన నష్టాన్ని పూర్తిగా మేఘా కంపెనీతోనే భర్తీ చేయించాలి. ఆ మేరకు కంపెనీపై పెనాల్టీ విధించాలని ,క్రిమినల్ నెగ్లిజన్స్ కింద కంపెనీ పెద్దలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, సుంకిశాల ప్రాజెక్టు పాక్షికంగా కూలిన ఘటనతో పాటు ఇతరత్రా మేఘా కంపెనీ తప్పిదాలపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించాలని, తక్షణమే మేఘా కంపెనీపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే, ఇటు మేఘా కంపెనీపై అటు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.,

# ఏడాదిగా భారత జట్టుకు దూరం.. కట్‌చేస్తే.. కెప్టెన్‌గా మైదానంలోకి రీఎంట్రీ ఇవ్వనున్న యంగ్ ప్లేయర్..




భారత జట్టు వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మెన్ ఇషాన్ కిషన్ చాలా కాలం తర్వాత తిరిగి మైదానంలోకి రానున్నాడు.

నివేదికల ప్రకారం, అతను బుచ్చిబాబు టోర్నమెంట్‌లో జార?ండ్‌కు కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. ఈ టోర్నీలో ఇషాన్ కిషన్ ఆడతాడని గతంలో వార్తలు వచ్చాయి. ఇప్పుడు అతను కెప్టెన్ కూడా అవుతాడని వార్తలు వస్తున్నాయి.

ఇషాన్ కిషన్ చాలా కాలంగా టీమ్ ఇండియాకు దూరంగా ఉన్నాడు. అతను చివరిసారిగా ఐపీఎల్‌లో ఆడాడు. జాతీయ జట్టులో పునరాగమనం చేయాలంటే, ఇషాన్ ముందుగా దేశవాళీ క్రికెట్‌లో తనను తాను నిరూపించుకోవాలి. బుచ్చిబాబు టోర్నీ తనకు గొప్ప అవకాశంగా మారింది. ఈ ఈవెంట్‌లో అతను తన సొంత జట్టు జార?ండ్ తరపున ఆడనున్నాడు.

బుచ్చిబాబు టోర్నీలో ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా..

ఇప్పుడు ఈ టోర్నీలో ఇషాన్ కిషన్ కెప్టెన్‌గా కనిపించనున్నాడని వార్తలు వస్తున్నాయి. ఇషాన్ కిషన్ ఇక్కడ అద్భుతంగా ఆడాలని కోరుకుంటున్నాడు. తద్వారా అతను భారత జట్టులోకి తిరిగి రావడానికి తలుపులు తెరవగలడు.

ఇక ఇషాన్ కిషన్ గురించి మాట్లాడుకుంటే దేశవాళీ క్రికెట్ ఆడకపోవడంతో భారత జట్టులో స్థానం కోల్పోవాల్సి వచ్చింది. ఇషాన్ కిషన్ భారత జట్టుకు దూరమైనప్పుడు, అతన్ని దేశవాళీ క్రికెట్‌లో ఆడమని అడిగారు. కానీ, ఇషాన్ కిషన్ ఆడటానికి నిరాకరించాడు. పూర్తిగా ఫిట్‌గా ఉన్నప్పటికీ రంజీ ట్రోఫీలో ఆడలేదు. ఈ కారణంగానే కొత్త సెంట్రల్ కాంట్రాక్ట్ ప్రకటించినప్పుడు అందులో ఇషాన్ కిషన్ పేరును చేర్చలేదు. అతను భారత జట్టు సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితా నుంచి తొలగించబడ్డాడు.

టీ20 ప్రపంచకప్ కోసం భారత జట్టులో ఇషాన్ కిషన్ కూడా చోటు దక్కించుకోలేదు. ఇది కాకుండా, అతను జింబాబ్వే, శ్రీలంక పర్యటనలలో కూడా జట్టులో భాగం కాదు. అతను %ఖూా% 2024 నుంచి ఫీల్డ్‌కు దూరంగా ఉన్నాడు. కానీ, ఇప్పుడు బుచ్చి బాబు టోర్నమెంట్‌లో ఆడబోతున్నాడు. వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ పాల్గొనాల్సి ఉంది. ఈ టోర్నమెంట్‌లో మెరుగైన ప్రదర్శన చేయడం ద్వారా ఇషాన్ కిషన్ భారత జట్టులో పునరాగమనానికి తలుపులు తెరవాలనుకుంటున్నాడు.

# కోర్టులో చక్కర్లు కొడుతూ పతకం ఇచ్చేశాడు.. లక్ష్యసేన్‌పై సునీల్ గావస్కర్ ఫైర్



పారిస్ ఒలింపిక్స్‌లో భారత షట్లర్లు కచ్చితంగా ఒకట్రెండు పతకాలైనా సాధిస్తారని భావించారు. కానీ, చివరకు ఒక్క పతకం కూడా రాలేదు.

అగ్రశ్రేణి ఆటగాళ్లు కీలక మ్యాచ్‌ల్లో ఓడారు. సింగిల్స్‌లో సెమీస్‌కు దూసుకెళ్లి చరిత్ర సృష్టించిన లక్ష్యసేన్ (%ఖుఎంఫ్రఖు ావఅ%) ఫైనల్‌కు మాత్రం చేరుకోలేకపోయాడు. కాంస్య పతక పోరులోనూ తడబడ్డాడు. దీంతో లక్ష్యసేన్ ప్రదర్శనపై లక్ష్య మెంటార్, బ్యాడ్మింటన్ దిగ్గజ ఆటగాడు ప్రకాశ్ పదుకొణె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఆటగాళ్లు జవాబుదారీతనంతో ఉండి మరింత బాధ్యత తీసుకోవడం నేర్చుకోవాలన్నాడు. పదుకొణె చేసిన వ్యాఖ్యలను స్టార్ షట్లర్ అశ్విని పొన్నప్ప తప్పుబట్టారు."కోచ్‌లు ఎందుకు బాధ్యత తీసుకోరు? గెలిచినప్పుడు ముందు క్రెడిట్ తీసుకునేది వాళ్లే కదా..! అలా ఓడినప్పుడు కూడా బాధ్యత ఎందుకు తీసుకోరు?" అని ప్రశ్నించింది. అయితే, ఈ విషయంలో ప్రకాశ్ పదుకొణెకు భారత మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ (%ాబఅఆశ్రీ ఖుఋుంఝుతీ%) మద్దతుగా నిలిచాడు. ప్రకాశ్ అన్న మాటల్లో తప్పు లేదన్నాడు. లక్ష్యసేన్ సెమీస్, కాంస్య పతక మ్యాచ్‌ల్లో ఓ దశలో ఆధిక్యంలో నిలిచినా ఆఖరకు పరాజయం పాలయ్యాడని గావస్కర్ గుర్తు చేశాడు.

"2017/18 మధ్య నేను, ప్రకాశ్ పదుకొణె అనుకోకుండా ఓ సారి కలుసుకున్నాం. అప్పుడు ప్రకాశ్, లక్ష్య సేన్ గురించి నాకు చెప్పాడు. ఇప్పుడు అతడికి మెంటార్‌గా ఉన్నాడు. లక్ష్యసేన్ పురోగతిని దగ్గరుండి గమనించాడు. ఒలింపిక్స్ పతకం సాధించాలనే కల లక్ష్యసేన్ ఒక్కడిదే కాదు ఎంతోమంది బ్యాడ్మింటన్ అభిమానులది కూడా. లక్ష్య సెమీ ఫైనల్‌లో 20-17తో మంచి ఆధిక్యంలో కనిపించాడు. సులభంగా గెలుస్తాడని భావించగా ఓడిపోయాడు. కాంస్య పతక మ్యాచ్‌లో ఇదే తీరు. మొదటి గేమ్‌లో సునాయసంగా విజయం సాధించి తర్వాత చిత్తయ్యాడు. బ్యాడ్మింటన్ అసోసియేషన్, ప్రభుత్వం సాధ్యమైంత వరకు అన్ని వసతులు సమకూర్చుతోంది. అన్నీ ఇస్తున్నప్పుడు అథ్లెట్లు కూడా బాధ్యత తీసుకోవాలి. అతను ఎందు కోసం ఒలింపిక్స్‌కు వెళ్లాడు? ఏం సాధించడానికి పంపించారు? అనేది తెలుసుకుని ఆడాలి. పతకాలు తేవడం కోసమే కదా వెళ్లింది. విదేశాల్లో తిరిగి ఎంజాయ్ చేయడానికి కాదుగా. భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ భాషలో చెప్పాలంటే లక్ష్యసేన్ కోర్టులో చక్కర్లు కొడుతూ మెడల్ ఇచ్చేశాడు" అంటూ సునీల్ గావస్కర్ ఫైర్ అయ్యాడు.

సెమీస్, కాంస్య పతక మ్యాచ్‌ల్లో లక్ష్యసేన్ ఏకాగ్రతను కోల్పోయినట్లు టీవీల్లో చూసిన వారికి స్పష్టంగా కనిపించిందని గావస్కర్ అన్నాడు. ఛాంపియన్‌గా నిలిచిన అథ్లెట్లను చూసి ఏకాగ్రత పెంచుకోవాలని.. దీని గురించి ఏ కోచ్ కూడా చెప్పరని పేర్కొన్నాడు. ఇందు కోసం ప్రత్యేక శిక్షణ అంటూ ఏమి ఉండదని తెలిపాడు.

# రూ. 1.50కోట్లా.. మాకు ఎవరిచ్చారు? ఒలింపిక్స్ ఖర్చు వార్తలపై అశ్విని పొన్నప్ప ఫైర్



పారిస్ ఒలింపిక్స్ లో కచ్చితంగా పతకం తెస్తారని ఆశించిన భారత షట్లర్లు తీవ్రంగా నిరాశపర్చడంతో వారి ప్రదర్శనపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి.

ఈ క్రమంలోనే ఒలింపిక్స్ కోసం బ్యాడ్మింటన్ క్రీడాకారులకు కేంద్రం నుంచి అందిన నిధులపై ఇటీవల పీటీఐలో కథనం వచ్చింది. ఇందులో మహిళల డబుల్స్ జోడీ అశ్విని పొన్నప్ప- తనీషా క్రాస్టోకు రూ. 1.5 కోట్లు కేంద్రం ఖర్చు చేసినట్లు పేర్కొంది. ఈ కథనంపై స్టార్ షట్లర్ అశ్విని తీవ్రంగా స్పందించింది. తమకు ఎలాంటి నిధులు అందలేదని స్పష్టం చేసింది.

"మేమిద్దరం రూ. 1.50కోట్ల నిధులు అందుకున్నామా? ఎవరి నుంచి? ఎందుకోసం? శిక్షణ నిధుల కోసం ఏ సంస్థ లేదా టార్గెట్ ఒలింపిక్ పోడియం (టాప్) పథకంలో నేను భాగం కాలేదు. నిజానిజాలు తెలుసుకోకుండా ఇలాంటి ఆర్టికల్స్ ఎలా రాస్తారు? గతేడాది నవంబరు వరకు టోర్నమెంట్ల కోసం సొంతంగా నిధులు సమకూర్చుకున్నా. ఆ తర్వాత సెలక్షన్లలో ఎంపిక కావడంతో టోర్నీలకు పంపించారు. పారిస్ ఒలింపిక్స్ క్వాలిఫికేషన్స్ పూర్తయిన తర్వాతే నన్ను టాప్‌లో భాగం చేశారు. అది కూడా గేమ్స్ పూర్తయ్యే వరకు మాత్రమే. ఏ సపోర్ట్ ఆర్గనైజేషన్ నుంచి గానీ.. సీఎస్ఆర్ డెవలప్‌మెంట్ గ్రూప్‌ల నుంచి గానీ డబ్బులు తీసుకోలేదు. మా డబుల్స్ జట్టులో భాగమైన కోచ్‌ను మాతో పంపించమని మాత్రమే కోరాం. దాన్ని కూడా తిరస్కరించారు" అని అశ్విని సోషల్ మీడియాలో వెల్లడించింది.

ఖర్చు రూ. 72 కోట్లు..పతకాలు సున్నా

టార్గెట్ ఒలింపిక్ పోడియం (టాప్) పథకం కింద 13 జాతీయ శిక్షణ శిబిరాలు, 81 విదేశీ పర్యటనలకు కేంద్రం నిధులు సమకూర్చినట్లు పీటీఐ తమ కథనంలో వెల్లడించింది. పారిస్ సన్నాహాల కోసం భారత క్రీడాప్రాధికార సంస్థ (సాయ్) మిషన్ ఒలింపిక్స్ సెల్ 16 క్రీడల కోసం రూ. 470 కోట్లు కేటాయించినట్లు తెలిపింది. అందులో బ్యాడ్మింటన్‌కు రూ. 72.03 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొంది. పీవీ సింధు శిక్షణకు రూ. 3.13 కోట్లు ఖర్చు చేసినట్లు కథనం రాసుకొచ్చింది. ఇదిలా ఉండగా.. ఇటీవల మరో స్టార్ షట్లర్ లక్ష్య సేన్ ఒలింపిక్ ప్రదర్శనపై అతడి మెంటార్, బ్యాడ్మింటన్ దిగ్గజ ఆటగాడు ప్రకాశ్ పదుకొణె చేసిన వ్యాఖ్యలపైనా అశ్విని పొన్నప్ప ఘాటుగా స్పందించిన సంగతి తెలిసిందే. "ఒక ఆటగాడు గెలిస్తే ఆ క్రెడిట్ తీసుకోవడానికి ప్రతి ఒక్కరూ పరిగెడుతారు. అదే ఓడిపోతే అప్పుడు కేవలం అది ఆటగాళ్ల తప్పిదం మాత్రమేనా?" అని పొన్నప్ప ప్రశ్నించింది. ఆటగాళ్లను సరిగా సిద్ధం చేయనందుకు కోచ్‌లు ఎందుకు బాధ్యత తీసుకోరని అడిగింది. కేవలం ఆటగాళ్లపై నిందలేసి వారిని శిక్షించడం సరి కాదని ఆవేదన వ్యక్తం చేసింది.

# పాక్ ఆస్ట్రేలియన్ మైండ్‌సెట్‌తో ఆడకూడదు!




బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌లో పాకిస్తాన్ ఘన విజయం సాధించడం ఖాయమని ఆ జట్టు మాజీ ఆటగాడు బసిత్ అలీ ధీమా వ్యక్తం చేశాడు. అన్ని విభాగాల్లోనూ బంగ్లా కంటే పాక్ ఎంతో మెరుగ్గా ఉ ందని..

ఒక్క వరణుడు తప్ప పర్యాటక జట్టును ఓటమిని నుంచి ఎవరూ తప్పించలేరని అభిప్రాయపడ్డాడు. సొంతగడ్డపై తమకు ఎదురులేదని మరోసారి నిరూపించుకుంటామని పేర్కొన్నాడు.

ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2023-25 సీజన్‌లో భాగంగా బంగ్లాదేశ్ పాకిస్తాన్‌తో రెండు మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఆగష్టు 21న రావల్పిండి వేదికగా ఇరు జట్ల మధ్య తొలి టెస్టు ఆరంభం కానుండగా.. ఆగష్టు 30 నుంచి రెండో టెస్టుకు కరాచీ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ జట్టు ఇప్పటికే పాకిస్తాన్‌లో అడుగుపెట్టింది.

ఈ నేపథ్యంలో పాక్ మాజీ బ్యాటర్ బసిత్ అలీ తన యూట్యూబ్ చానెల్ వేదికగా మాట్లాడుతూ.. "బంగ్లాదేశ్‌ను ఆ వరణుడే కాపాడాలి. వర్షం పడలేదంటే వారి ఓటమి ఖాయమే!... అసలు మా జట్టుకు వారితో అసలు పోటీ, పోలికే లేదు. బంగ్లాదేశ్ గడ్డపై ఆ జట్టును ఓడించిన ఉత్సాహంలో పాక్ జట్టు ఉంది" అంటూ పాక్ గెలుపుపై విశ్వాసం వ్యక్తం చేశాడు.

అదే విధంగా.. పాక్ టెస్టు జట్టు కొత్త కోచ్ జాసన్ గిల్లెస్పి గురించి ప్రస్తావిస్తూ.. "ఆస్ట్రేలియాకు చెందిన జాసన్ గిల్లెస్పిని పాకిస్తాన్ రంగంలోకి దించింది. ఇప్పుడు మావాళ్లు ఆస్ట్రేలియన్ మైండ్‌సెట్‌తో ఆడతారో లేదో చూడాలి. ఒకవేళ గిల్లెస్పి ఇదే చేయాలని భావిస్తే మాత్రం అంతకంటే పెద్ద తప్పిదం మరొకటి ఉండదు" అని బసిత్ అలీ వ్యాఖ్యానించాడు. కాగా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో పాకిస్తాన్ ప్రస్తుతం ఐదో స్థానంలో ఉంది. బంగ్లాదేశ్‌పై గెలిస్తే తన స్థానాన్ని మెరుగుపరచుకునే అవకాశం ఉంది.

# పారా ఒలింపియన్ ప్రమోద్ భగత్‌పై 18 నెలల నిషేధం



న్యూఢిల్లీ: టోక్యో 2020 పారా ఒలింపిక్ క్రీడల్లో స్వర్ణ పతకం గెలిచిన బ్యాడ్మింటన్ ప్లేయర్ ప్రమోద్ భగత్‌పై 18 నెలల నిషేధం విధించినట్లు బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ ప్రకటించింది.

యాంటీ డోపింగ్ నియమావళిని ఉల్లంఘించినట్లు బీడబ్ల్యూఎఫ్ పేర్కొన్నది. 12 నెలల వ్యవధిలోనే షట్లర్ భగత్ మూడు సార్లు పరీక్షలో విఫలమైనట్లు కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఆఫ్ స్పోర్ట్ తెలిపింది. దీంతో ప్రమోద్ భగత్.. పారిస్ 2024 పారాఒలింపిక్ గేమ్స్‌కు దూరంకానున్నాడు. భగత్ చేసిన అప్పీల్‌ను సీఏఎస్ అప్పీల్స్ డివిజన్ జూలై 29వ తేదీన రద్దు చేసింది. అనర్హత వేటు తక్షణమే అమలులోకి వస్తుందని సీఏఎస్ తెలిపింది. ఇటీవల థాయ్‌ల్యాండ్‌లో జరిగిన పారా బ్యాడ్మింటన్ వరల్డ్ చాంపియన్‌షిప్‌లో ఎస్ఎల్3 టైటిల్‌ను ప్రమోద్ భగత్ నిలబెట్టుకున్నాడు. ఫైనల్లో అతను ఇంగ్లండ్‌కు చెందిన డానియల్ బేతల్‌ను ఓడించాడు. 35 ఏళ్ల భగత్ 14-21, 21-15, 21-15 స్కోరుతో డానియల్‌పై గెలిచాడు. సింగిల్స్‌లో నాలుగుసార్లు ప్రపంచ టైటిళ్లు అతను సొంతం చేసుకున్నాడు. 2015, 2019, 2022 సంవత్సరాల్లో ఆ టైటిల్స్ అతను గెలిచాడు.

# ఆర్సీబీ కెప్టెన్‌గా రోహిత్ శర్మ..? కార్తీక్ రియాక్షన్ వైరల్




ఐపీఎల్-2025 సీజన్‌కు ముందు టీమిండియా కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ క్రికెటర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీని రోహిత్ శర్మ వీడనున్నాడని జోరుగా ప్రచారం సాగుతోంది.

ఈ ఏడాది సీజన్‌కు ముందు ముంబై ఫ్రాంచైజీ యాజమాన్యం తమ జట్టు కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించిన సంగతి తెలిసిందే.

హార్దిక్ పాండ్యాను గుజరాత్ టైటాన్స్ నుంచి ట్రేడ్ చేసుకుని మరి తమ జట్టు పగ్గాలను ముంబై ఇండియన్స్ కట్టబెట్టింది. దీంతో అప్పటినుంచి తన జట్టు యాజమాన్యంపై హిట్‌మ్యాన్ అసంతృప్తిగా ఉన్నాడు. ఐపీఎల్-2024 సందర్భంగా ఈ విషయం స్పష్టమైంది.

అప్పటి కేకేఆర్ అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్‌తో ముంబై ఇండియన్స్ గురించి రోహిత్ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. ముంబై జట్టుతో ఇదే నా చివరి సీజన్ అని హిట్‌మ్యాన్ అన్న మాటలు సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. ఈ క్రమంలోనే ముంబైని వీడి ఐపీఎల్-2025 సీజన్ మెగా వేలంలో రోహిత్ భాగం కావాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

అయితే రోహిత్ శర్మ వేలంలోకి వస్తే ఎంత ధరైనా వెచ్చించి కొనుగోలు చేయడానికి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ సిద్దంగా ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం కెప్టెన్‌గా ఉన్న డుప్లెసిస్‌పై వేటు వేసి రోహిత్ శర్మ తమ జట్టు పగ్గాలను అప్పగించాలని ఆర్సీబీ భావిస్తున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి.

తాజా ఇదే విషయాన్ని టీమిండియా మాజీ క్రికెటర్, ఆర్సీబీ బ్యాటింగ్ కోచ్ దినేష్ కార్తీక్‌ను అభిమానులు ప్రశ్నించారు. డీకే ఇటీవలే క్రిక్‌బజ్ చిట్‌చాట్‌లో పాల్గొనున్నాడు. ఈ సందర్భంగా ఐపీఎల్-2025లో ఆర్సీబీకి రోహిత్ శర్మ సారథ్యం వహిస్తాడా అని ఓ అభిమాని డీకేను ప్రశ్నించాడు. అందుకు బదులుగా కార్తీక్ షాకింగ్ రియాక్షన్ ఇస్తూ సైలెంట్‌గా ఉండిపోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది.

# 'వినేశ్ కోసం అందరూ ప్రార్థించండి.. మెడల్ రాకపోయినా ఆమె ఛాంపియనే'

పారిస్ ఒలింపిక్స్‌లో ఫైనల్‌కు చేరిన తర్వాత వినేశ్ ఫొగాట్ పై అనర్హత వేటు పడింది. ఊహించని ఈ పరిణామంతో వినేశ్‌తోపాటు ఆమె అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.

తనపై వేసిన అనర్హత వేటును సవాలు చేస్తూ రెజ్లర్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్ (కాస్)లో అప్పీల్ చేసింది. వాదనలు విన్న కాస్ మరికొన్ని గంటల్లో తీర్పు ఇవ్వనుంది. తీర్పు భారత్‌కు అనుకూలంగా వస్తే వినేశ్‌కు రజత పతకం ఇవ్వాల్సిఉంటుంది. ఈ కేసులో వినేశ్ తరఫున వాదించిన ఇద్దరు సీనియర్ న్యాయవాదులలో ఒకరైన విదుష్పత్ సింఘానియా మీడియాతో మాట్లాడారు.

"ఇది మాకు చాలా కష్టమైన పని. ఎందుకంటే మా అభిప్రాయాలను సిద్ధం చేయడానికి, వాటిని కాస్ ముందుంచడానికి మాకు చాలా తక్కువ సమయం దొరికింది. కానీ, మేము కష్టపడి పనిచేసి వినేశ్ కోసం పోరాడటానికి సన్నద్ధమయ్యాం. సాధారణంగా కాస్ 24 గంటల్లో తీర్పు ఇస్తుంది. ఈసారి వారు తీర్పు గడువును ఒకటి కంటే ఎక్కువసార్లు పొడిగించారు. నిర్ణయం భారత్‌కు అనుకూలంగా వస్తుందని మేమందరం ఆశిస్తున్నాం. తీర్పు ఇచ్చే అడ్‌హక్ ప్యానెల్ 24 గంటల కాలపరిమితిని కలిగిఉంది. దీన్నిబట్టి ఈ అంశం గురించి ప్యానెల్ తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు అర్థమవుతోంది. న్యాయమూర్తి మహిళ అయితే మాకు మరింత మంచిది. గతంలో నేను చాలా కేసులు వాదించాను. ఇక్కడ సక్సెస్ రేటు చాలా తక్కువ. వినేశ్ ఫొగాట్ విషయంలో చరిత్రాత్మక తీర్పు ఇవ్వాలని న్యాయమూర్తిని కోరుతున్నాం. ఇది కొంచెం కష్టమే అయినా ఏదైనా అద్భుతం జరగాలని ఆశిద్దాం. వినేశ్‌కు పతకం దక్కాలని అందరూ ప్రార్థించండి. ఒకవేళ మెడల్ రాకపోయినా ఆమె ఛాంపియనే" అని విదుష్పత్ సింఘానియా పేర్కొన్నారు.

# నెల రోజుల ఆలస్యంగా స్వదేశానికి నీరజ్ చోప్రా..

పారిస్ ఒలింపిక్స్ 2024లో భారతదేశానికి ఏకైక రజత పతకాన్ని సాధించిన స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా గురించి కీలక విషయం బయటకు వచ్చింది.

ఇప్పుడు ఆలస్యంగా ఇంటికి తిరిగి రానున్నాడంట. నీరజ్ చోప్రా పారిస్ నుంచి నేరుగా జర్మనీకి బయలుదేరంట. అందకు గల కారణం కూడా బయటకు వచ్చింది. దీంతో భారత అథ్లెట్లతో కలిసి ఆయన భారత్‌కు రాడని తేలిపోయింది. ఆ కారణం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

నీరజ్ హెర్నియాతో బాధపడుతున్నాడంట. ఇటువంటి పరిస్థితిలో, మెడికల్ చెకప్ కారణంగా, అతను జర్మనీకి వెళ్లమని డాక్టర్లు సూచించారంట. అవసరమైతే అతని శస్త్రచికిత్స కూడా అక్కడే జరుగుతుందంట. ఆ తరువాత, నీరజ్ ఇంటికి తిరిగి వస్తాడంట.

నీరజ్ చోప్రా నెల రోజుల పాటు జర్మనీలోనే..

వాస్తవానికి, పారిస్ ఒలింపిక్స్ జులై 26 నుంచి ఆగస్టు 11 వరకు జరిగాయి. ముగింపు వేడుక తర్వాత నీరజ్ చోప్రాతో సహా అథ్లెట్లందరూ ఆగస్టు 13న భారత్‌కు తిరిగి వస్తారని వచ్చాయి. అయితే దీనికి ముందు నీరజ్ మేనమామ భీమ్ చోప్రా నీరజ్ ఇండియాకు రావడం లేదని తెలిపాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**